దాంపత్యం: ఈ దాంపత్యం అనే నాటికలో చదువుకున్న భర్త, చదువు రాని భార్య. ఈ నాటిక స్వతంత్ర రచన అయినప్పటికీ దీని పద్దతి మాత్రం స్వీడిష్ దేశానికి చెందిన 'ఆగస్ట్ స్ట్రిండ్ బర్గ్' కు అనుసరణ. ఒక పాత్ర చేతనే మాట్లాడించడం ఈ నాటిక యొక్క ప్రత్యేకత. భర్త పడక కుర్చీలో కూర్చుని పత్రిక చదువుకుంటూ వుంటాడు. భార్య అతని ఆరోగ్యం గురించి బాధ పడుతూ ఎంత మాట్లాడినా పట్టించుకోడు, తన పని తను చేసుకొంటూనే భర్తతో మాట్లాడుతూనే వుంటుంది. అతను ఆమె మాటలకు తన హావభావాలను మార్చి విసుగుగా చూస్తాడే కానీ ఆమెకు సమాధానమివ్వడు. చివరకు భర్తకు అక్రమ సంబంధం అంటగట్టి తిడుతుంది. భర్త విసుగ్గా బయటకు వెళతాడు. మళ్ళీ అంతలోనే భర్త వర్షం లో తడుస్తాడని బాధ పడుతుంది. అమాయకురాలైన, అజ్ఞానురాలైన ఒక భార్య పాత్ర ఇందులో మనకు కన్పిస్తుంది.

కొత్తగడ్డ: ఈ నాటికలో ఒక పల్లెటూరి రైతు, అతని భార్య కొడుకు మనుమడు పాత్రలు. ఇందులో ఉమ్మడి కుటుంబానికి సంబంధించిన విషయాలున్నాయి. రైతు తన మనుమడి ముద్దు ముద్దు మాటలను విని మురిసిపోతూ వుంటాడు. రైతు కోడలు పురిటికి పుట్టింటికి వెళుతుంది. బిడ్డను చూడడం కోసం రైతు కొడుకు వెళ్ళి రావడం ఆలస్యం అయింది. కొడుకు రాగానే బిడ్డ ఎవరి పోలిక అని కుశల ప్రశ్నలు వేసి అన్నం తినమనగా కొడుకు తినే వచ్చానని బదులిస్తాడు. అప్పుడు రైతు కొడుకు తో భూషయ్య వచ్చి డబ్బు కోసం నానా యాగీ చేశాడని చెబుతాడు. అందుకు బదులుగా కొడుకు తన అత్తవారి వూర్లో పొలాలు బాగా పండుతున్నాయని ఈ పొలం అమ్మి భూషయ్య బాకీ తీర్చి అక్కడ 20 ఎకరాలు పొలం కొందామంటాడు. అందుకు రైతు ఒప్పుకోడు. అతని భార్య

అత్తవారింట్లో అతనికేదో మందు పెట్టారని ఆడిపోసుకుంటుంది. రైతు తను పుట్టినచోటే మట్టిలో కలిసి పోవాలంటాడు. వంశ మర్యాద చూసుకోవద్దా? అంటాడు. కష్టమొచ్చినా, సుఖం వచ్చినా స్వంతవూరు చల్లని తల్లిలా మనల్ని కడుపులో పెట్టుకుంటుంది. "ఒక వూరి కరణం ఒక వూరికి ఎట్టి" అన్నట్లుగా నా జీవితంలో నేను కొత్త గడ్డ మీద అడుగు పెట్టాల్సి వస్తుందనుకోలేదు. నాగలి పట్టిన నాటినుండి నేను దున్నిన నా చేలో మరొకడు పాదం పెడితే నా గుండె తరుక్కు పోతుందని బాధ పడతాడు. అయినా కొడుకు మనసు కరగక పోయే సరికి తన మనసు చంపుకొని "సరే భూషయ్యకు బేరమివ్వు" అంటాడు.

ద్రోహం: గిరి, మూర్తి, రావు, ప్రసాదు లా కాలేజీ విద్యార్థులు. స్టూడెంట్స్ అందరూ కలిసి ఒక గదిలో అద్దె కుంటారు. అప్పటివరకు వారితో తిరిగిన చౌదరి అనే కుర్రాడు తీవ్ర జ్వరంతో స్పృహ కోల్పోతాడు. వాళ్లందరికీ అతనే ఖర్చు పెట్టేవాడు. అతడు చాలా ధనవంతుడని, జమీందారనీ భ్రమ పడతారు. కానీ అతన్ని చూడడానికి అతని తల్లి వచ్చినపుడు ఆమెను చూచి ఆశ్చర్యపోతారు. వున్న కొద్దిపాటి ఆస్తిని అమ్మి తను కూలి పని చేస్తూ చదివిస్తున్నదని తెలిసి ఆశ్చర్యపోతారు. చౌదరి తమ దగ్గర ఈ విషయాలన్నీ ఎందుకు దాచాడో తెలియక బాధ పడతారు. ఇది పట్నానికి సంబంధించిన కథ అయినప్పటికీ మూలాలు పల్లెటూరికి సంబంధించినవిగా గమనించ వచ్చును.

భంగపాటు: ఈ కథలో వెంకట్రామయ్య అనే పల్లెటూరి రైతు, అతని కూతురు రాజేశ్వరి అతని అల్లుడి పాత్రలో సత్యనారాయణ, మేనల్లుడు నాగేశ్వరరావు, చింతాలు అనే పాలేరు, భీమన్న అనే బండి వాడు ఉంటారు. సత్యనారాయణ ఎంతో దర్పంగా రైలు బండి దిగి భీమన్న ఒంటెద్దు బండిలో అత్తవారింటికి వస్తాడు. తలుపు తీసిన భార్య రాజేశ్వరి భర్తను చూసి ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతుంది. మాటల సందర్భంలో తనని కాపురానికి తీసుకెళ్లమని భర్తతో అంటుంది. అతడు తన ఉద్యోగము పోయిందని చెబుతాడు. అయినా రాజేశ్వరి ఊరుకోకుండా తన తండ్రి తన అక్కలను కాపురానికి పంపించేటపుడు అయిదు వేలు డబ్బు ఇచ్చి పంపాడని చెబుతుంది. ఆ మాటలు విన్న సత్యనారాయణ తన మామ గారితో ఈ రాత్రికే రాజేశ్వరిని తీసుకొని చెన్నపట్నం వెళతానని చెబుతాడు. కొంచెం సమయం తీసుకొని వెళితే బాగుంటుందంటాడు. తనకు సెలవు లేదని చెప్తాడు.

వీరి మాటల మధ్యలో వెంకట్రామయ్య మేనల్లుడు నాగేశ్వరరావు వచ్చి సత్యనారాయణతో మీ పత్రిక మూసేశారుగా అని అనబోతాడు. వెంటనే సత్యనారాయణ అతన్ని తీసుకొని బయటికి వెళతాడు. వెంకట్రామయ్య లో అనుమానం మొదలవుతుంది. సత్యనారాయణను కూర్చోబెట్టి అతని ఖర్చులన్ని లెక్క వేశాడు. జీతం వివరాలు అడుగుతాడు. తరువాత తనకు డబ్బు సర్దుబాటు కాలేదని ఇప్పటికి ప్రయాణం ఆపమని అంటాడు. అందుకు సత్యనారాయణ కిమ్మనకుండా గదిలోకి వెళ్ళిపోతాడు. ఈ విధంగా అతను మామను బోల్తా కొట్టించబోయి తానే భంగపడతాడు.

ఈ విధంగా ఊహా జగత్తు నుండి వాస్తవ ప్రపంచంలోకి తీసుకువచ్చేవి నార్ల వారి రచనలు. అర్థం లేని పోకడలు పోకుండా అక్షరాస్యులైన ప్రతి ఒక్కరు చదివి ఆనందించే విధంగా నార్ల వారి రచనలు సమాజానికి దగ్గరగా ఉన్నాయి. వీరి సంపాదకీయాలు కూడా నేరుగా ప్రజల గుండెల్లోకి చొచ్చుకొని పోతాయి. సమాజమే వూపిరిగా జీవనం సాగించిన వ్యక్తి. మంచి రచనలంటే సామాన్యుడికి అందుబాటులో వుండేవేనని నమ్మిన వ్యక్తి నార్ల వారు.

William Shakespeare and his Philosophy

Dr. Shanti Sreedevi

Lecturer in English

Life:

“Life’s but a walking shadow, a poor
Player that struts and frets his hour upon the stage
And then is heard no more. It is a tale
Told by an idiot, full of sound and fury,
Signifying nothing”- **Macbeth**

“Life is as tedious as a twice-told tale
Vexing the dull ear of a drowsy man”- **King John**

Love:

“The course of true love never did run smooth”

Loss:

“Wise men never sit and wail their loss
But cheerily seek how to redress their harm- **Henry VI**

Opportunity:

There is a tide in the affairs of men,
Which, taken at the flood, leads on to fortune
Omitted, all the voyage of their life
Is bound in shallows and miseries”- **Julius Caesar**

Strength

It is excellent to have a giant's strength-

but it is tyrannous to use it like a giant- Measure for Measure

A Study of the Underprivileged: In thr Select Novels of Kavery Nambisan

Dr. G. Seshu

Lecturer in English

Abstract

Ambedkar spent all his life in creating space and place for the class he classified as the "Depressed Classes" (*Ambedkar: An Overview*, Kindle Version). In the text *The Untouchables Who Were They And Why They Became Untouchables*, Ambedkar analyzed the condition of the Untouchables saying that under varied circumstances they were forced to live "outside the village" (Kindle Version). He affirmed that suppressing and enslaving a particular sect in the name of caste, region, gender, or class is evil. Democracy and features of Constitutional Preamble, like Sovereignty and Fraternity, have, even in the present times, failed to create equality among different sections of society and uplift the castes falling behind in terms of economy and social status. Socially, Ambedkar's attempt to design the Constitution and make it work towards justice stands unaccomplished even after years of Independence. Kavery Nambisan addresses those impoverished classes of people in almost all her novels. This paper is an attempt to make a study of this issue from three of her novels and they are *The Truth (Almost) About Bharat* and *The Story that Must Not Be Told*. Almost all her novels reflect her innate and strong desire to work and do something for the poor. She, as a doctor, has worked in remote areas and organised a few health oriented camps for the poor and commented on various health issues that are dealt with inhumanly in the medical hospitals. The ideology that she practises in her profession forms the main feature in her novels. She envisages a society that is free from the boundaries of the haves and have-nots, where everyone is seen working towards the benefit of one another and where each of the living forms is given a chance to survive ecologically.

Key Words: Depressed classes, Sovereignty, Fraternity, Sovereignty, impoverished, envisages.

Dr. B. R. Ambedkar designed the Constitution in such a way as to bring all kinds of sections of life under a single shade of law and justice. By the implementation of Constitution,

he envisioned a society where all the people suffering from various social inhibitions would rise above the levels of caste and other economic discriminations. In his study of the social norms, he listed out three classes in the Hindu society that did not receive any attention from the well-to-do (Brahmins). The three classes, according to him, apart from the "*Shudras*" are

(i) The Criminal Tribes who number about 20 million or so;

(ii) The Aboriginal Tribes who number about 15 million; and

(iii) The Untouchables who number about 50 million. (*The Untouchables*, Kindle Edition)

He calls out saying that the presence of such differences within the society is "abominable" and further proclaims that such a "Hindu Civilisation" which can hardly be called a civilisation is in reality "diabolical" to "suppress and enslave humanity" (*The Untouchables*, Kindle Edition). In another treatise, *Ambedkar: An Overview*, he claims that prejudice on the basis of caste has led to annihilation of "public spirit," "public charity," and "public opinion". He adds saying that the present form of government, i.e. democracy, is a vehicle to create a "mode of associated living, of conjoint communicated experience. It is essentially an attitude of respect and reverence towards one's fellow men" (*Ambedkar: An Overview*, Kindle Edition). In affirmation to Dr. Syam Mohan David Raju, Ambedkar all through his life "fought relentlessly to establish a society in India based on the democratic ideals of liberty, equality, and fraternity" (Paripex: Indian Journal of Research, 67-69).

Kavery Nambisan, a surgeon by profession, is born and brought up during the early years of Independent India. She, in her early days of medical practice, worked in the dacoit-infested place, Chambal region, Madhya Pradesh. Although she completed her FRCS from London, going by her father's words and following his motto, she dedicated herself in the service of the poor. She conducted several health awareness camps in places like Lonavala, Pune. For her welfare oriented attitude and service provided to the poor, she gained recognition in her hometown, Coorg, Karnataka, and was, in consequence, honoured and rewarded with Coorg Person of the Year in 2005. Apart from her profession, she is reputed for her literary contributions. She began her literary career with short stories for children like *Once Upon a Forest* (1986) and *Kitty Kite* (1987) published by Children's Book Trust. The short story *Once Upon a Forest* won UNICEF CBT award. Before taking a leap into the novelist career, she wrote stories for children and women in Target and Femina. She has written seven novels in

all, her latest novel being *A Town Like Ours* published in the year 2014. She, through her novels envisions a society that is free from the shams of poverty and rifts due to economic disparities.

Her first novel, *The Truth (Almost) About Bharat*, published in 1991, covers the story of Bharat, the protagonist and the nation as well. Bharat, a young medico undergraduate student, is in a dilemma due to the splits that he observes between his parents. His mother, who is a North Indian, and father, a South Indian, despite their love marriage fail to live together. Their continuous marital tiffs during Bharat's childhood raise several questions in his mind. Their inability to adjust to one another's regional differences results in their separation. Bharat, who is the first and foremost affected person due to their unresolved quarrels, leads an isolated life with his mother. When his friends at the College abandon and desert him, he decides to walk out of the house in a disturbed frame of mind. In a fit to escape the regional differences that he encounters at home, he wanders aimlessly on his motor bike from the North of India, i.e. from Chambal region, Madhya Pradesh to deep South, i.e. Kerala. In his trek, he encounters and discovers various forms of diversities, disparities, and incongruities existing in India.

During his adventure around the nation, he comes across dacoits, who have been cheated by the government and rich officials. At another instance, he meets a politician, Trilok Padmavathi Shastri (T.P.S), who contests as an independent candidate in the election and is fighting a losing war in the election. T.P.S. wants to win the elections to erase all forms of inequalities directed especially against women, children, and animals. Bharat sees two orphans (children) named Amitabh and Mithun living a lonely life in dire poverty. They lived by

> …selling peanuts, beedies and pink sweets in the wooden pushcart. At night they slept beneath the cart. A policeman once roughed them up and took away the twenty-two rupees that were tucked under the rag on which Mithun sat. From that day, whenever a policeman asked for beedies, they gave them free. (*Bharat*, 72)

In one of the instances, Bharat after seeing two small girls in the station picking up the left-over's from tracks wishes that "he was loaded…to build a bun factory and feed kids" (68). Dr Franklin's hard work that helps him in becoming a doctor and his way of treating his patients works as an eye-opening factor about the condition existing in India. Dr. Franklin charges a minimum from the poor who come to his clinic and collects high fees for medication from the rich whom he pays house-visits. Besides, Bharat learns from the life of Venkatesh, a compounder at Dr. Franklin. Venkatesh who lives with his dhobi parents in a small two room

"cubby hole" (90), works hard throughout the day with the Doctor in his clinic, and works late-nights at home ironing and helping his parents. Rajee, a young girl of eighteen, enlightens Bharat by explaining that despite the asymmetries existing around, one must learn to accept them. When Bharat tries to tell her that his three names, i.e. Bharat (given by his mother), Viswanath (called by his father), and Tarzan (christened by his friends), and his parents' nonconformity with each other are the reason behind his running away, she soothes and teaches him to accept that which his parents have failed to understand. She appeals to him saying that his wanting to help the people around is "worth a grain of sand" (117). She tells: "You can change your name but you cannot change your dharma. You have to go back…" (117).

After considering her words, Bharat realises that he can never accomplish anything that he had dreamt for the poor in the society by avoiding and deserting various oppositions prevailing in the society. At the end, he decides to return to his parents and friends and face and resolve the ruptures that had become a part of his life.

The novel *The Story That Must Not Be Told* was published in the year 2010 and was shortlisted for both DSC Prize for South Asian Literature and Man Asian Literary Prize. The novel, which is based on Kalpana Sharma's Dharavi, depicts the beastly condition of the slum area called Sitara located in Chennai. Sitara, the slum area, is inhabited by the people who were lured from the villages under the illusion of making big fat money in the cities and by the economically backward people. The place is filled with "naked children as filthy as pigs, open drains mantled in green muck, and derelict homes leaning like geriatrics" (*The Story*, 46). The life story of each of the character for example that of Thatkan, Ningi, Swami, Velu, Valli, Sentha, Chellam, Dr. Prince and his family is heart rending. Each of them wants to vacate the slum and live a decent life. People like Mr. Benny, Dayaratna (petty politicians in the Sitara) and the residents of Vaibhav Apartments do not allow the people to grow and prosper. They dump and force the people to remain in the murky lands of Sitara. Simon, the main character in the novel and a resident of Vaibhav Apartment, seeks to help the people of Sitara. Many people like Simon's father, Simon's wife, Harini, Prem Kumar (PK), Baqua, and the residents of Vaibhav criticise Simon in his attempt to reach the people on the other side of the boundary. The people of Sitara, in consequence to a political conspiracy and complaints by the Vaibhav residents about the filthy conditions of the slum to the Municipal Authorities, are forced to vacate the land overnight and find shelter elsewhere.

Kavery Nambisan in her personal interview, when questioned about the characters like Bharat and Simon, answered saying that she always felt guilty due to the "injustice" that she witnessed in others' lives. She said that her inability to accept a few things in life is because of

> … a type of guilt. Because I feel that few of us have got all that in life. It's a simplistic way to say after all it's there, it's part of life. But I have not found an answer. I cannot find an answer, you know. That is why I am not able to resolve it. Why are we so unjust to each other, why is the world so unjust. That question doesn't leave me. That's my problem. ("Personal interview," G. Seshu)

Speaking of her desire to help the poor like Simon, she replied saying that

> … until we address the tremendous social inequity, how will you get rid of it. We have to try to address it from the other side also. How do we bring them, you know, how do we bring some sort of a thing where we feel okay. They also have a life of dignity. We have to give them a life of dignity, like we have manholes, scavenging. We can't give dignity to every human being. I think if you can give that sense of dignity to every human being, then money won't matter so much. I think that what poverty does to people is that it takes away their dignity. ("Personal interview," G. Seshu)

Kavery Nambisan by addressing the above-mentioned "tremendous social inequity" through her profession as a medical doctor and her writings is trying to create a world that is worth living in and worth living for.

REFRENCES:

Nambisan, Kavery. *The Truth (Almost) About Bharat*. Penguin Books, Reprinted 2002.
---. *The Hills of Angheri*. Penguin Books, 2005.
---. *The Story That Must Not Be Told*. Viking-Penguin Books, 2010.
Ambedkar, B. R. *Ambedkar:An Overview*. Kindle Edition. Rupa Publications Pvt. Ltd., 2018.
Ambedkar, B. R. *The Untouchables Who Were They And Why They Became Untouchables*? Kindle Edition.
Seshu, G. Personal Interview. 1January 2017.
Raju, B. Syam Mohan David. "Life and Philosophy of B. R. Ambedkar's for Mankind." *Paripex: Indian Journal of Research*, Vol. 3, No. 5, 13 June 2013, pp. 67-69. https://www.worldwidejournals.com/paripex/recent_issues_pdf/2013/June/June_2013_1371305284_f1f9d_29.pdf.

ప్రపంచ భాషలు - వర్గీకరణ

డా॥ డి. ధాత్రికుమారి,
తెలుగు అధ్యాపకురాలు.

ఉపోద్ఘాతం

"భాష్యతే ఇతి భాషా"

భాషింపబడేది భాష

'భాష్' అనే ధాతువు నుండి జనించింది భాష. భాష్ అంటే వ్యక్తమయ్యే వాక్కు అని అర్థం. మానవునికుండే అపారమైన శక్తి భాష. సకల జీవరాశిలోనూ మానవుడొక్కడే తన భావాల్ని పరిపూర్ణంగా వాగ్రూపంలో వ్యక్తం చేయగలడు. మానవులు, తిర్యక్కులు (పశుపక్ష్యాదులు) తమభావాల్ని, ఆలోచనల్ని వ్యక్తం చేయడానికి నోటి ద్వారా చేసే ధ్వనులే భాష అనిచెప్పవచ్చు. అనగా కొన్ని ధ్వనుల సముదాయమే భాష. ప్రపంచంలో దాదాపుగా 6000 భాషలు కలవు. ప్రస్తుతం వీటిలో 3000 భాషలు అంతరించిపోయాయి.

భాష - నిర్వచనం

"మానవుడు తన మనోభావాల్ని, ఉద్రేకాల్ని, కోరికల్ని సహజ ప్రవృత్తి ద్వారా కాకుండాస్వేచ్ఛ ప్రాదుర్భావ చిహ్న పద్ధతి ద్వారా ప్రకటించే పద్ధతి భాష". – సఫిర్

ప్రపంచ భాషలు – వర్గీకరణ (Classification of World Languages)

I. వంశానుగుణ లేదా జాత్యాశ్రిత వర్గీకరణ (Geneological or Genetic Classification)

II. పదాంశ లేదా రూపాశ్రిత వర్గీకరణ (Morphological or Typological Classification)

III. భౌగోళిక వర్గీకరణ (Geographical or Classification)

IV. ధ్వన్యాత్మక వర్గీకరణ (Phonological Classification)

I. వంశానుగుణ లేదా జాత్యాశ్రిత వర్గీకరణ

భాషల పుట్టుక ఆధారంగా చేసిన వర్గీకరణ ఇది. దీన్నే కొందరు భాషా శాస్త్రవేత్తలు " చారిత్రక వర్గీకరణ" అని కూడా పేర్కొంటున్నారు. ఈ వర్గీకరణలో మొత్తం 14 భాషలు కలవు.

1. ఇండో - యూరోపియన్ భాషా కుటుంబం (Indo-European Family of Languages)
2. సినో - టిబెటిన్ భాషా కుటుంబం (Sino-Tibetan Family of Languages)
3. యూరల్ - అల్టాయిక్ భాషా కుటుంబం (Ural - Altaic Family of Languages)
4. సిమెటో - హెమైటిక్ భాషా కుటుంబం (Simito Hemitec Family of Languages)

5. మలయో పోలినేషియన్ భాషా కుటుంబం (Malaya Polynesian Family of Languages)
6. జపనీ భాషా కుటుంబం (Japan Family of Languages)
7. బంటూ భాషా కుటుంబం (Banton Family of Languages)
8. బాస్క్ భాషా కుటుంబం (Bosque Family of Languages)
9. అమెరికన్ ఇండియన్ భాషా కుటుంబం (American Indian Family of Languages)
10. ద్రావిడ భాషా కుటుంబం (Dravidian Family of Languages)
11. నైగర్ - కాంగో భాషా కుటుంబం (Niger - Kongo Family of Languages)
12. కకేసియన్ భాషా కుటుంబం (Caucasian Family of Languages)
13. చారి - నైల్ భాషా కుటుంబం (Chari - Nile Family of Languages)
14. కడై భాషా కుటుంబం (Cadai Family of Languages)

ఈ భాషలు కుటుంబం - ఉప కుటుంబం; శాఖలు - ఉప శాఖలు; వర్గం - భాషలు - మాండలికం అనే భాగాలుగా విభజింపబడి ఉంటాయి. ఎడమ నుండి కుడికి ఈ అధ్యయనం సూక్ష్మాతి సూక్ష్మంగా ఉంటుంది.

II. పదాంశ లేదా రూపాశ్రిత వర్గీకరణ

పదాల పుట్టుకను బట్టి మాత్రమే కాకుండా పద, పదాంశ నిర్మాణం, వాక్య నిర్మాణం, వాక్యంలో ఉండే పదాల పరస్పర సంబంధం లాంటి వాటి ఆధారంగా చేయబడిన వర్గీకరణ ఇది.

ప్రముఖ జర్మన్ శాస్త్రవేత్త “ఫ్రెడరిక్ వాన్ స్లెగెల్" భాషల్ని రెండు రకాలుగా వర్గీకరించారు.

1. ప్రత్యయాత్మక భాషలు (Flexional Languages)
2. ప్రత్యయ రహిత భాషలు (Non-Flexional Languages)

స్లెగెల్ సోదరుడు "ఆగస్ట్ స్లెగల్" భాషల్ని రెండు రకాలుగా వర్గీకరించారు.

1. వియోగాత్మక భాషలు (Isolating Languages)
2. సంయోగాత్మక భాషలు (Agglutinative Languages) గా వర్గీకరించారు.

"లాంగ్వేజ్” అనే గ్రంథంలో ప్రముఖ అమెరికన్ భాషా శాస్త్రజ్ఞుడు "ఎడ్వర్డ్ సఫీర్" - వాక్యంలో పదాల రూప నిష్పత్తిని బట్టి నాలుగు విధాలుగా, ప్రత్యయాలు చేరే పద్ధతిని బట్టి నాలుగు విధాలుగా, మొత్తం ఎనిమిది రకాలుగా వర్గీకరించారు.

1. ధాతు విశ్లేషాత్మక భాషలు ఉదా: చైనీస్

2. ప్రాతిపదిక విశ్లేషాత్మక భాషలు ఉదా: సమోస్

3. ధాతు సంశ్లేషాత్మక భాషలు ఉదా: అరబిక్

4. ప్రాతిపదిక సంశ్లేషాత్మక భాషలు ఉదా: గ్రీక్

5. సమూహ సంశ్లేషాత్మక భాషలు ఉదా: జార్జియన్

6. పార్శ్వవర్తి సంయోగాత్మక భాషలు ఉదా: సుబియా

7. సంయోగాత్మక భాషలు ఉదా: టర్కిష్

8. బహుదా - సంశ్లేషాత్మక భాషలు ఉదా: ఎస్కిమో

ఫ్రాంజ్ బాప్ ప్రపంచ భాషల్ని నాలుగు రకాలుగా వర్గీకరించారు.

1. విశ్లేషాత్మక భాషలు లేక ప్రతిపదాత్మక భాషలు (Isolating/Analytical Languages)

2. ప్రయోగాత్మక లేక సంయోగాత్మక భాషలు (Agglutinative Languages)

3. ప్రత్యయాత్మక భాషలు (Synthetic/Inflection Languages)

4. బహుదా సంశ్లేషాత్మక భాషలు (Polysynthetic/Incorporative Languages)



III. భౌగోళిక వర్గీకరణ

ఐదు ఖండాల భాషల్ని ఆధారంగా చేసుకొని భాషల భౌగోళిక స్థితికి ప్రాధాన్యతనిచ్చి భాషల్ని ఐదు రకాలుగా వర్గీకరించారు. అవి

1. ఆసియాఖండ భాషలు

2. ఆఫ్రికాఖండ భాషలు

3. యూరప్ఖండ భాషలు

4. అమెరికాఖండ భాషలు

5. ఆస్ట్రేలియాఖండ భాషలు

IV. ధ్వన్యాత్మక వర్గీకరణం

భాషలో ధ్వనుల్ని బట్టి భాషాల్ని మూడు రకాలుగా వర్గీకరించారు.

1. త్రిస్వర భాషలు ఉదా: అరబిక్ భాషలు (Arabic)
2. పంచస్వర భాషలు ఉదా: ప్రాచీన లాటిన్ (Old Latin)
3. సప్తస్వర భాషలు ఉదా: ఆధునిక లాటిన్ (Modern Latin)

చివరగా ప్రపంచ భాషా కుటుంబాలలో భాగమైన ఒక భాష కుంటుంబం ద్రావిడ భాష కుటుంబం. భారతీయ భాషలలో కూడా అత్యంత ప్రాధాన్యత కలిగిన కుటుంబమిది. పైగా తెలుగు కూడా ఈ భాషా ఉప కుటుంబానికి చెందిన భాషే. కనుక ఈ వ్యాసం లో ఈ కుటుంబాన్ని గురించి తెలుగు భాష దృష్ట్యా ప్రత్యేకంగా విపులీకరించడమైనది.

ద్రావిడ భాషలు - తెలుగు (Dravidian Languages - Telugu)

భారతదేశంలో గల భాష కుటుంబాలు -

ఉత్తర భారత దేశంలో - ఇండో యూరోపియస్ భాషలు

దక్షిణ భారత దేశంలో - ద్రావిడ భాషలు

ఈశాన్య భారత దేశంలో - సైనో టిబెటన్ భాషలు

బీహార్ కి సమీపంలో - ఆస్ట్రో - ఏసియాటిక్ లేదా ముండేరియన్ భాషలు

పై నాలుగు భాషా కుటుంబాల్లో తెలుగు ద్రావిడ భాషా కుటుంబానికి చెందినది.



మూల ద్రావిడ భాష (క్రీ.పూ 2000 సం॥ కి పూర్వం)

క్రీ.పూ 1000

ఉత్తర ద్రావిడ ఉప కుటుంబం

1. కురుఖ్
2. మాల్తో
3. బ్రాహుఈ

మధ్య ద్రావిడ ఉప కుటుంబం

1. తెలుగు
2. గోండీ } – క్రీ.పూ 200
3. కొండ
4. పెంగో
5. మండ
6. కుయి
7. కువి
8. కోలామీ
9. నాయకీ
10. పర్జీ
11. గదబ
12. ఒల్లారి

క్రీ.పూ 600

దక్షిణ ద్రావిడ ఉప కుటుంబం

1. తమిళం
2. మలయాళం
3. కన్నడం
4. తుళు
5. కొడగు
6. కోత
7. తొద
8. ఇరుళ
9. బడగ

క్రీ.పూ 600 లో మధ్య ద్రావిడ భాషలు రెండు ఉప ఉప కుటుంబాలుగా చీలిపోయాయి.

మధ్య ద్రావిడ భాషలు

తెలుగు - కుయి	కోలామీ - పర్జీ
ఉప ఉప కుటుంబం	ఉప ఉప కుటుంబం
తెలుగు	కోలామీ
గోండీ	నాయకీ
కొండ	పర్జీ
పెంగో	గదబ
మండ	ఒల్లారి
కుయి	
కువి	

క్రీ.పూ 600 మధ్య ద్రావిడ భాషలు రెండు ఉప ఉప కుటుంబాలుగా చీలిపోయాయి.

భాషల వర్గీకరణ - ప్రయోజనాలు

- **ఆనువంశిక వర్గీకరణకు చరిత్రతో అవినాభావ సంబంధం ఉంది కనుక చరిత్ర రచనకు ఉపయోగపడుతుంది.**
- **ఉదా: రోమన్ భాషలు ఒక కుటుంబంగా ఏర్పడుటకు కారణం చారిత్రకంగా కొంతకాలం పాటు రోమన్ సామ్రాజ్యం ఉండుట.**
- **భాషల తులనాత్మక అధ్యయనం ద్వారా మరుగుపడిపోయిన మూల భాషను పునర్నిర్మించడం సాధ్యమవుతుంది.**
- **భాషల చారిత్రక పరిణామ వికాసాన్ని, భాషా పరిణామ చరిత్రను అధ్యయనం చేయుటకు ఉపయుక్తమవుతుంది.**

జీవితం

B. Devi Sri, II B.Sc. (MSCS).

రంగాపురం కూటికి గుడ్డకి లోటు లేని అందమైన ప్రశాంతమైన ఊరు. అంతకన్నా అందమైన ప్రశాంతమైన ఇల్లు మీనాది. తనకు ఉన్న దాంట్లో ఎంతో చక్కగా తన ఇంటిని ముందుకు నడిపిస్తుంది. ఆమె భర్త తాగుడుకు బానిస. ఉంటే ఇంట్లో నిద్ర, లేదంటే సారా కొట్టు వద్ద తాగుతూ ఉంటాడు. మీనా కు ఇద్దరు పిల్లలు. జోసఫ్ మరియు సారా. జోసఫు 5 సం. లు. ఉన్నప్పుడు అతని నాన్న క్యాన్సర్ కు గురయి చనిపోయాడు. అప్పుడు సారాకు 3 సం. లు.

జోసఫ్ ఎంతో కష్టంగా చదువుతూ పది పరీక్షలు రాసి వచ్చాడు. ఆరోజు పరీక్ష ఫలితాలు వచ్చాయి. దురదృష్టవశాత్తు మన జోసఫ్ పరీక్షలు తప్పాడు. చిన్నప్పటి నుంచి కష్టాలను ఎదుర్కొంటున్న జోసెఫ్ తమ కోసం ఎంతో కష్టపడుతున్న తన తల్లి కోసం ఈ పరీక్షలు కూడా పాస్ అవ్వలేని తను బ్రతికి ఉండటం అనవసరం అని, ఊరి చివర ఉన్న చెరువులో దూకటానికి వెళ్ళాడు. ఇంతలో తన తల్లి మీనా అటుగా వెళ్తున్న జోసఫ్ ను గమనించి ఆగమంటూ వెంట పడింది అయినా సరే జోసఫ్ వినకుండా వేగంగా చెరువులోకి దూకేశాడు మిట్ట మధ్యాహ్నం కావడంతో చుట్టు పక్కల మీనాకు ఎవరూ కనిపించలేదు. ఊరిలో ఎవర్నైనా పిలవటానికి ఆమె ఊళ్ళోకి వచ్చింది. దారిలో ఆమెకు సుబ్బయ్య బాబాయ్ కనిపించాడు. చుట్టు పక్కల ఉన్న అంజన్న, సలీం లు కూడా వేగంగా జోసఫ్ ను కాపాడటానికి వచ్చారు. సలీం. ఇంకా సుబ్బయ్య బాబాయ్ చెరువులో పడిన జోసఫ్ ను బయటకు తీశారు. కాని ప్రాణాలు లేకుండా. ఆలస్యం కావడంతో జోసఫ్ చనిపోయాడు.

ఊరి వారు అంతా జోసఫ్ ను చూడడానికి వచ్చారు. అందరితో పాటు అతని ప్రాణ మిత్రుడు, మోహన్ కూడా వచ్చాడు. ఇక్కడ మనం చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే మోహన్ కూడా పదవ తరగతి ఫలితాలలో ఫెయిల్ అయ్యాడు. కానీ అతను ధైర్యంగా తన కష్ట సమయంలో నిలబడ్డాడు. తన మిత్రుడు చేసిన పిరికి పని వల్ల మోహన్ ఎంతో బాధకు గురి అయ్యాడు. ఆలోచనలో పడిపోయాడు. తిండి నిద్రలు కూడా ఒంట పట్టనంతగా ఆలోచనలో మునిగి పోయాడు. పరీక్షలో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితం అయిపోయిందనే ఆలోచన

చాలా పెద్ద తప్పు అనే విషయాన్ని ఈ ప్రపంచానికి చెప్పాలని అనుకున్నాడు. ఎంతో కసితో, పట్టుదల తో పదవ తరగతి పరీక్ష మళ్ళీ రాసి పాస్ అయ్యాడు. కసితో, పట్టుదలతో పై చదువులు కూడా పూర్తి చేసుకున్నాడు. ఒకప్పుడు పదవ తరగతి ఫెయిల్ అయిన మోహన్ బోధనా రంగంలో ఉపాధ్యాయునిగా చేరి, అంచెలంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నాడు.

మనకు ఎదురయిన సమస్యను చూసి భయపడి అక్కడే ఆగిపోతే మన జీవితం జోసఫ్ లా అర్ధాంతరంగా ఆగిపోతుంది. మనకు వచ్చిన సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలి. చదువు మీద ఆసక్తి తో జీవితాన్ని అందంగా మలచుకున్న మోహన్ లా మన జీవితం కూడా ఎంతో అందంగా ఉంటుంది. మన జీవితాన్ని నిప్పుల గుండంలోకి నెట్టాలా, పూలబాటలోకి మళ్లించాలా అనేది మన చేతి లోనే ఉంది .

నిన్ను వదిలి నే ఉండగలనా !

Shaik. Ruksana,
I B.A (PEP).

చైత్రపు కోయిలలా నేను పిలుస్తున్నా
ఆ శ్రావ్యత కైనా నీకు ఉండాలని అనిపించుట లేదా!
నిన్న నెలవంక చూసా
అది రోజు రోజుకి పెరుగుతుంది కదా
నా మనసులోని ప్రేమ కూడా అలాంటిదే కదా
ఆకాశంలో అన్నిటికి చోటుంది
నీ మనసులో నాకు చోటు లేదా ?
చంద్రుడు లేకపోతే నక్షత్రాలు చిన్నబుచ్చుకుంటాయి కదా
మరి నువ్వు కనబడకపోతే నా మనస్సు కూడా అంతే కదా.
ఎందుకు అర్థం చేసుకోవు
ఎలా చెప్తే అర్థం అవుతుంది.
వెళ్తు వెళ్తు నన్ను చూస్తూ వెళ్ళినపుడు
'మున్నోని' వెళ్ళు అని ముద్దుగా పలికినపుడు
మనిద్దరికి బలే నవ్వొచింది
ఎందుకో మళ్ళి చూడాలనిపించింది
తిరిగి రమ్మన్నాగా ఆశతో
మాట తప్పక మడమ తిప్పక
వచ్చి నన్ను ప్రేమతో పులకరింపచేశావు

వద్దు వెళ్ళొద్దు
వెళ్ళు అయితే వెళ్ళు
ఒక దోబుచులాట బలే వుందనుకో
ఇప్పటికైనా అర్థం అవుతుందా ...... నిన్ను వదిలి నేను ఉండలేనని....

నాకు నచ్చిన పద్యం

యం. లావణ్య,

I B.Com (G)

తెలుగు సాహిత్యంలో వ్యక్తిత్వ వికాసాన్ని, మానవతా విలువల్ని తెలియజేసే పద్యాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో నాకు నచ్చిన పద్యాలలో ఒకటి -

విద్య నిగూఢ గుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్

విద్య యశస్సు, భోగకరి, విద్య గురుండు విదేశ బంధుడున్

విద్య విశిష్ట దైవతము, విద్యకు సాటి ధనంబు లేదిలన్,

విద్య నృపాల పూజితము, విద్య నెఱుంగని వాడు మర్త్యుడే..?

తాత్పర్యం: విద్య అనేది మనం రహస్యంగా దాచిపెట్టుకునే ధనం లాంటిది. అంటే.... చదువుకున్న వారైతే మీకున్న గుప్త ధనం చదువేనన్నమాట. మానవులకు చదువు అందాన్నిస్తుంది.. కీర్తిని, సుఖాన్ని ఇస్తుంది. విద్యే గురువు, విదేశాలలో బంధువు, దైవం కూడానూ. ఈ భూమిమీద విద్యకు సాటి అయిన ధనం ఏదీ లేదు. రాజుల చేత పూజింపబడేది విద్య. అంటే చదువుకున్న వారికి సమాజం గౌరవాన్ని ఇస్తుందని అర్థం. విద్య రానివాడు మనిషా..? అంటే, కాదు అని పద్యం యొక్క భావం.

గుఱ్ఱం జాషువా – శ్మశానవాటిక

B. Prashanthi,
I B.Sc. (zoology).

గుఱ్ఱం జాషువా గారి కలం నుండి వెలువడిన అద్భుతమైన ఖండకావ్యం శ్మశానవాటిక. మానవులు బ్రతికి ఉండగ వెళ్ళడానికి ఇష్టపడని ప్రదేశాలు రెండు. వాటిలో మొదటిది వైద్యశాల, రెండవది శ్మశానం.

పుట్టిన ప్రతి ఒక్కరు మరణించక తప్పదు. మరణాన్ని తప్పించుకున్న వారు ఈ భూమి పై ఎవరు లేరు, 'ప్రతి ఒక్కరు ఆ ప్రసాదమునకేగవలసిన వారే'. అయినా సరే శ్మశానం అన్న పేరు వింటేనే ఏదో కీడు అనిపిస్తుంది. ఏదో తెలియని భయం వేస్తుంది.

రాత్రే కాదు ఉదయం అయినా, పగలు అయినా ఏదో భయం, అటు వెళ్ళాలి అంటే జంకు. అలాంటి శ్మశానాన్ని తన కవితా వస్తువుగా ఎంచుకున్నారు. జాషువా గారు. ఒక కవి ఎప్పుడు తన చుట్టు ఉన్న లోకాన్ని అందరికన్నా భిన్నంగా గమనిస్తారు. అర్థంచేసుకుంటారు, వ్యక్త పరుస్తారు. తను ఏమి అనుకుంటుంటే అదే భావనకు కలంతో అక్షరాకృతిని కలిగిస్తారు. పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేస్తారు.

శ్రీశ్రీ గారు తన 'మహాప్రస్థానం' కావ్యం లోని 'ఋక్కులు' ఖండికలో అంటారు - "కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బు బిల్ల హీనంగా చూడకు దేన్నీ కవితామయమేనోయ్ అన్నీ" అనీ, అలాగే "కాదేది కవిత కనర్హం" అని అన్నారు. ఈ మాటలకు కొన్ని దశాబ్దాల ముందే వెలువడిన కావ్యం 'శ్మశానవాటిక' జాషువా చేతిలో కవితాత్మకతను పొంది రసజ్ఞులను ఆకట్టుకుంది. ఈ కావ్యంలోని పద్యాలు వాటి భావం పాఠకుల హృదయాల లోనికి చొచ్చుకొనిపోతాయి. చదివాక గుండె బరువెక్కుతుంది, వైరాగ్యం అలవడుతుంది. ఈ ఖండకావ్యంలో 8 పద్యాలు ఉన్నాయి అన్ని పద్యాలు ఆణిముత్యాలే.

"ఎన్నో యేండ్లు గతించి పోయినవి గానీ, ఈ శ్మశాన స్థలిన్....." అనే మొదటి పద్యంలో ఎన్నో సంవత్సరాలు గడిచిపోయాయి కానీ కళ్ళు మూసిన ఒక్కరైనా లేచి రాలేదు, ఎంత కాలం ఈ చలనం లేని నిద్ర అంటూనే, చనిపోయిన వారికోసం ఏడ్చిన తల్లుల కన్నీటి రోదనలతో ఈ కఠిన మైన పాషాణాలు కరిగిపోయాయి అంటాడు.

"ఇచ్చోటనే సత్కవీంద్రుని కమ్మని కలము, నిప్పులలోన కఱగిపోయె....." అనే పద్యంలో కవులు, రాజులు, కళాకారులు ఇక్కడే కలిసిపోయారని, ఇక్కడే ఇల్లాలి నల్లపూసలు గంగలో కలిసిపోయాయని ప్రతీకాత్మకంగా చెబుతారు. ఆ శ్మశానాన్ని పిశాచాలతో శివుడు గజ్జెకట్టి ఆదమరిచి ఆడే రంగస్థలమని అంటారు. జగమెరిగిన కవులు కాళిదాసు భారవి లు ఇక్కడి మట్టిలో కలిసిపోయి కుమ్మరి చేసే కుండల్లో కలిసి ఉన్నారేమో అంటారు. ఎంత చక్కటి ఊహ కదా!

సామాన్యుల హృదయ ఘోష ఈ శ్మశాన వాటికా పద్యాలలో గుబాళిస్తుంది. హరిశ్చంద్రుని శ్మశాన వాటిక దృశ్యాలు ఈ పద్యాలు చదువుతుంటే మన కళ్ల ముందు మెదులుతాయి. ఎందరో మహానుభావుల స్మరణలు మదిలో మెదులుతాయి. ఎన్నో అద్భుత, అపురూప జీవితాలను ఆవిష్కరిస్తాయి ఈ పద్యాలు. అందుకే నాటి నుండి నేటి దాకా ఎందరో సాహితీ ప్రియులని ఆకర్షిస్తున్నాయి.

ప్రకృతి

పి. చైత్రి,
II B. Sc.(MPCS).

అనగనగా ఒక సామ్రాజ్యం. అందులో ఒక చిన్న రాజ్యం ఉంది. దానిని ధనుంజయుడు అనే రాజు పాలిస్తున్నాడు. అతనికి ముగ్గురు కుమారులు ఉన్నారు. వారు ఎంతో అందంగా, ఆకర్షనీయంగా ఉంటారు, తెలివితేటలు కలిగిన వీరులు. వారు యుద్ధ కళల్లో ఆరితేరిన వాళ్ళు, తెలివి తేటల్లో ఎంతో ఉన్నతంగా ఉంటారు.

మొదటి యువరాజు పేరు విజయేంద్రుడు. ఇతను అందరిలోనూ తానే గొప్పగా ఉండాలని, ఎన్నో రాజ్యాలను జయించాలని, సామ్రాట్టు కావాలని, ప్రపంచం లోనే పెద్ద ధనవంతుడు కావాలని స్వార్థంగా ఆలోచిస్తాడు.

రెండవ యువరాజు పేరు మన్మధవర్మ పేరుకు తగ్గట్టుగా మన్మధుడిలా అందంగా ఉంటాడు. ఇతని దృష్టి రాజ్యం మీద కన్నా సుఖ సంతోషాల్లో ఎప్పుడు మునుగుతూ ఉంటుంది.

మూడవ యువరాజు పేరు రాజధర్ముడు. ఇతను ముగ్గురిలో తెలివైనవాడు, వినయ విధేయతలు కలవాడు.

ధనుంజయుడు వయస్సు పెరగడంతో తన రాజ్యాన్ని ముగ్గురు కుమారులలో ఎవరి చేతిలో పెట్టాలో తెలియక సతమతమయ్యాడు. ఇంతలో ఆ రాజ్యంలో అడవి దారిగుండా వచ్చేవారు కనబడకుండా పోతున్నారని ప్రజలు రాజుకు విన్నవించారు. ఇదే సరైన సమయమని ధనుంజయుడు తన కుమారులకు ఒక పోటీని పెట్టి ఎవరైతే ఈ సమస్యను తెలుసుకొని పరిష్కరిస్తారో వారిని రాజును చేస్తానన్నాడు. ఆ పోటీకి యువరాజులు అంగీకరించారు.

ఒకరోజు యువరాజులు సామాన్య వస్త్రాలు ధరించి రహదారి గుండా వెళ్తుండగా 'మర్లుమాతంగి' అనే దారి తప్పిపోయేలా చేసే ఒక తీగను తొక్కారు. వెంటనే వారు ఏదో తెలియని ప్రదేశానికి ప్రయాణించారు. ఇంతలో వారికి ఒక గొంతు వినిపించింది. దాంతో వారు ఒక్కసారిగా వెనక్కి తిరిగి చూడగా ఒక మర్రి చెట్టు మీద 'కుంభకర్ణిక' అనే రాక్షసి ఎంతో ఆసక్తిగా వీరిని చూస్తుంది. వీరిని చూసి తను ఆకర్షితురాలైంది. దాంతో వారి కోరికలు తీరుస్తాను కోరుకోండి అనే వరాన్నిచ్చింది. రాక్షసి మాటలను విజయేంద్రుడు, మన్మథవర్మ నమ్మారు. కానీ రాజధర్ముడు నమ్మలేదు .

విజయేంద్రుడు ధనంపై కోరికతో ప్రపంచంలో నేనే గొప్ప ధనవంతుడిని కావాలని కోరుకున్నాడు . వెంటనే తన దుస్తులు రాజ వస్త్రాలుగా మారాయి. మన్మథవర్మ తను ప్రేమించిన ప్రేయసి చనిపోవడంతో తాను తిరిగి రావాలనే కోరికను కోరుకున్నాడు. దాంతో వెంటనే తన ప్రేయసి కళ్ళముందు ప్రత్యక్షమైంది. తన సంతోషానికి హద్దులు లేవు. రాజథర్ముడు తెలివిగా ఆలోచించి రాక్షసిని నమ్మకుండా తనకు మరణాన్ని దూరం చేసే వస్తువు కావాలన్నాడు. దాంతో రాక్షసి మాయ దుప్పటిని ఇచ్చింది.

ముగ్గురు యువరాజులు తమకిచ్చిన వరాలను సంతోషంగా అనుభవిస్తున్నారు. విజయేంద్రుడు ధనం ఉంది అనే గర్వంతో ఎన్నో చెడ్డపనులు చేశాడు. ఒకరోజు ఒక వ్యక్తి అర్ధరాత్రి ధనం కోసం విజయేంద్రుడిని చంపేశాడు. దాంతో విజయేంద్రుడి చావుకి రాక్షసి పరోక్ష పాత్రను నిర్వహించింది.

మన్మథవర్మ తన ప్రేయసితో సంతోషంగా జీవించుచుండగా తను ఒక ఆత్మ అని తాను నాతో జీవితాంతం ఉండదు కాబట్టి తాను లేని జీవితం నాకు వద్దు అని నిర్ణయించుకుని తనకు తానుగా ఆత్మహత్య చేసుకుని మరణానికి చేరువయ్యాడు. కానీ రాజధర్ముడు తన మాయా వస్త్రంతో ఎవరికి కనిపించకుండా, తప్పిపోయిన పౌరులను కనిపెట్టాడు, రాజయ్యాడు.

తన జీవితాన్ని సంపూర్ణంగా జీవించి తన చివరి శ్వాసలో తన వస్త్రాన్ని తన కుమారులకు ఇచ్చి సంతోషంగా మరణించాడు. దాంతో రాక్షసి వారి మరణాన్ని చూసి తాను కూడా ఆ రాజ్యం నుండి వెళ్ళిపోయింది.

ప్రస్తుతం కలియుగం అనే రాక్షసి మానవులకు ఇచ్చిన వరాలు కూడా ఇలాంటివే ధనం వల్ల విజయేంద్రుడు ఎలా ఐతే చనిపోయాడో అలాగే ప్రస్తుత ప్రజలు స్వార్థ భావంతో మోసాలు చేయడం, హత్యలు, దుర్మార్గాలు చేయడం వంటి చెడ్డపనులు చేస్తున్నారు.

రెండవ వరం ప్రేమ. ప్రస్తుత యువత ప్రేమ మాయలో పడి ప్రేమ దక్కక్కపోతే ఆత్మహత్య చేసుకోవడం, హత్యకు గురికావడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి.

మూడవ వరం ద్వారా రాజధర్ముడు తన జీవితాన్ని సంపూర్ణంగా అనుభవించి తన వరాన్ని తర్వాత తరానికి ఇచ్చాడు. అలాగే మన పూర్వీకులు తమ జీవ వనరులను (నీరు, గాలి, విద్య...... వంటివి) మనకు వరంగా ఇచ్చారు. కానీ వాటిని మనం కాలుష్యం చేయడం, నాశనం చేయడం వంటి పనులు చేస్తున్నాం.

పైన చెప్పిన వరాలు అన్ని ఎప్పుడైతే అంతరించిపోతాయో అప్పుడే కలియుగం అనే రాక్షసి కూడా అంతం అవుతుంది. కాబట్టి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది.

గురజాడ అప్పారావు

బి. గాయత్రి,
II B.A. (SHT).

గురజాడ అప్పారావు గారు 1862 సెప్టెంబరు 21వ తేదీన పుట్టారు. వారి తల్లిదండ్రులు కౌసల్యమ్మ, గురజాడ వెంకట రామదాసు. గురజాడ గారి తండ్రి చీపురుపల్లి సమీపంలో ఉన్న కుమురంలో గుమాస్తాగా పని చేసారు. అయిదో యేట అప్పారావు గారికి రాయవరంలో అక్షరాభ్యాసమైంది. గురజాడ అప్పారావు గారి చదువు తండ్రి ఉద్యోగం చేస్తున్న చీపురుపల్లి లోనే ప్రారంభమైంది.

రామ్మూర్తి పంతులుగారి దగ్గర సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషలను ఒక క్రమ పద్ధతిలో నేర్చుకొన్నారు. చీపురుపల్లి గ్రాంటు స్కూల్లో మొదటి మూడు తరగతులూ పదేళ్ల వయస్సులో 1972 లో పాసయ్యారు. తరువాత విజయ నగరంలో చదువుకోవాల్సి వచ్చింది. తండ్రి వెంకట రామదాసుగారు తమ అబ్బాయి చదువు నిమిత్తం విజయనగరం సంస్థానపు దివాను పెనుమత్స జగన్నాథరావుగారిని సహాయం చేయమని అర్థించారు. ఆయన స్కూలు జీతాలు కట్టవలసిన బరువును తప్పించారు.

బంధువుల ఇంట్లో ఉంటూ అప్పారావుగారు మహారాజా వారి హైస్కుల్లో లోయర్ 'ఫోర్త్', అప్పర్ 'ఫోర్త్', 'ఫిఫ్త్', 'మెట్రిక్యులేషన్' క్లాసులు చదువుకొన్నారు. ఈ దశలోనే తమ పదమూడవ యేట అప్పారావుగారికి తమ సహాధ్యాయి గిడుగు రామమూర్తి గారితో 1975 లో స్నేహం కలిసింది. ఇద్దరూ కలిసిమెలిసి చదువుకొన్నారు. 1979లో ఇద్దరూ ఒక్కసారే 'మెట్రిక్యులేషన్' పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆర్థికపరమైన వసతులు లేక గిడుగు రామమూర్తిగారు పై చదువులకు తాత్కాలికంగా స్వస్తి చెప్పి ఉద్యోగంలో చేరారు. అప్పారావు గారు 'యఫ్.ఎ.' లో చేరారు. ఇద్దరూ ఈ విధంగా ఎడమైనా వీరి స్నేహం జీవితాంతం కొనసాగింది.

'మెట్రిక్యులేషన్' క్లాసు చదువుతున్నప్పుడు అప్పారావుగారు కవితా వ్యాసాంగం ప్రారంభించారు. ఇంగ్లీషులో కవితలు అల్లసాగారు. ఆయన రచించిన "Cackoo" (కోకిల) అనే కవిత విద్యాధికుల దృష్టిలోనికి వచ్చింది. ఆ రోజుల్లో డిప్యూటీ స్కూళ్ళ ఇనస్పెక్టరుగా వున్న నగోజీరావుగారు ఈ కవితను చదివి తాను ఆనందించడమేకాక దానిని ఆనందగజపతి మహారాజు (1850-1897) దృష్టికి తీసుకువచ్చారు. అప్పారావు గారి ఆంగ్ల కవితను కాలేజీ ప్రిన్సిపాల్ సి. చంద్రశేఖర శాస్త్రి గారు కూడా చదివి మెచ్చుకొన్నారు. అప్పారావుగారిని తమ యింట పెట్టుకొని భాషా సాహిత్యాలను బోధిస్తూ గట్టి పాండిత్యం కలిగేటట్లు చేశారు. అప్పారావుగారి "సారంగధర" అనే కథా కావ్యాన్ని స్థానిక పత్రికలో ప్రచురించారు. అప్పారావు గారు తన సాహితీ వ్యాసంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపాల్ గారిని ఆరాధ్య దైవంగా కొలిచేవారు.

1892 లో రచించిన కన్యాశుల్కం నాటకంలో అప్పారావుగారు బాల్య వివాహాలను దుయ్యబట్టారు. కన్యాశుల్కం వల్ల కలిగే దుష్ఫలితాలను సుతిమెత్తగా విప్పిచెప్పారు. డబ్బు కోసమే బాల్య వివాహాల్ని జరిపించడం, ఆడపిల్లల్ని అమ్ముకోవడం, కోర్టుకెక్కడం లాంటి సామాజిక విషయాలను చర్చించిన నవల ఇది. చిన్నప్పుడే ఆడపిల్లలు వితంతువు లైతే ఎలాంటి దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందో కన్యాశుల్కం చిత్రిస్తుంది. వారి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి రామప్పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. కన్యాశుల్కం నాటకాన్ని గురజాడ గారు 1997లో ఆనందగజపతికి అంకితమిచ్చాడు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశుల్కం రెండవ కూర్పును 1909 లో రచించారు.

తిక్కనగారి లాగే అప్పారావుగారు కూడా 'సత్కవీంద్ర మార్గము'ను అనుసరించారు. "మధుర వచో గుంభన'' తో -

"గుత్తునా ముత్యాల సరములు

కూర్చుకొని తేటైన మాటల
కొత్త పాతల మేలు కలయిక
క్రొమ్మెరంగులు జిమ్మగా"

అంటూ తమ ముత్యాల సరాలను 1910 లో కూర్చారు.

గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు. వీరు హేతువాది. 19వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ తను చేసిన రచనలు ఈనాటికి ప్రజల మన్ననలను పొందుతున్నాయి. దీనికి కారణం అతడు ప్రజలందరికీ అర్థమయ్యే రీతిలో వాడుక భాషలో రచనలు చేయడమే.

అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. ఆయనకు కవి శేఖర అనే బిరుదు కూడా ఉంది. గురజాడ అప్పారావు గారు రచయితగా సంఘ సంస్కర్తగా, సాహితీకారుడుగా, హేతువాదిగా, అభ్యుదయ కవిగా ప్రజల హృదయాలలో స్థానం సంపాదించారు. ప్రతి ఏటా గురజాడ జన్మదినాన్ని "యస్. రాయవరం" ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు.

1885 అప్పలనరసమ్మ గారిని వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు. 1887 లో మొదటి కుమార్తె ఓలేటి లక్ష్మి నరసమ్మ జన్మించింది. 1890లో కుమారుడు రామదాను . 1902లో కుమార్తె పులిగెడ్డ కొండయ్యమ్మ జన్మించింది.

1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మొదట ప్రసంగించాడు. 1889 లో ఆనంద గజపతి 'డిబేటింగ్ క్లబ్' కు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1891 విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా గురజాడ నియామకం పొందారు. 1997 లో

మహారాజు ఆనంద గజపతి కాలం చేసినప్పుడు, రీవా మహారాణి, అప్పల కొండమాంబ గార్లకు వ్యక్తిగత కార్యదర్శిగా నియమితులయ్యారు.

1911 లో మద్రాసు విశ్వవిద్యాలయ 'బోర్డ్ ఆఫ్ స్టడీస్' సభ్యత్వం లభించింది. 1896 లో ప్రకాశిక అనే పత్రికను మొదలు పెట్టాడు. స్నేహితులతో కలిసి ఆంధ్ర సాహిత్య పరిషత్ ను ప్రారంభించారు. 1910 లో రాసిన "దేశమును ప్రేమించుకున్నా" అనే దేశభక్తి గీతం రాశారు.

1913లో అప్పారావు పదవీ విరమణ చేసాడు. అప్పటి నుండి ఆరోగ్యం బాగా లేక బాధపడ్డారు. మద్రాసు విశ్వవిద్యాలయం "ఫెలో" తో గౌరవించింది. చివరికి 53 సం. వయసులో 1915 నవంబర్ 30 న మరణించారు.

సారంగధర, కొండుబట్టీయం, నీలగిరి పాటలు, ముత్యాల సరాలు, కన్యాశుల్కం లాంటి రచనలతో సాహితీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

అమ్మ

డి. భద్రకాళి,
II బి.ఎ. (SHT).

నా జీవితంలో నా తల్లి అత్యంత ముఖ్యమైన వ్యక్తి

ఎంత చెప్పిన తక్కువే అమ్మ గురించి

కనులు తెరిచిన మరుక్షణం కనపడే రూపం అమ్మ

తన ఆత్మ, శరీరం మనకు పంచి ఇచ్చి

జన్మనిచ్చిన దివ్య రూపం అమ్మ

కడుపులో ఉండి నేను అరికాళ్ళతో తంతూ ఉంటే

నేను అప్పుడే అడుగులు వేస్తున్నానని పొంగిపోయింది మా అమ్మ

మొదటిసారి నేను మాట్లాడితే మౌనంగా నన్ను చూస్తు మురిసింది మా అమ్మ

మా అమ్మ ఎంతో అందమైన దేవత

మరెంతో దయగల మూర్తి

ఆమె మన అందరిని జాగ్రత్తాగా చుసుకుంటుంది

ఇలలో తల్లిని మించిన దైవం లేదు

అందుకే, తల్లిని భాదపెట్టకుండా సంతోషంగా చూసుకో.

తీజ్ పండుగ

యస్. కావేరీ బాయి,
II B.Com (G).

గిరిజనులు తమకంటూ ప్రత్యేక సంస్కృతీ సంప్రదాయాలను కలిగి ఉంటారు. వారి జీవన శైలి కూడా ఇతరుల జీవన విధానాలకు భిన్నంగా ఉంటుంది. వారు నిరంతరం తమ ఉనికిని చాటుకునే పండగలకు, ఉత్సవాలకు ప్రాధాన్యం ఇస్తారు. వారు సాంఘిక జీవులు, నిరంతరం ఒకరికి ఒకరు సహాయకారిగా ఉంటూ, తమ సమస్యలను తామే పరిష్కరించుకుంటారు. ఆనందమైనా, బాధ అయినా కలిసే పంచుకుంటారు.

గిరిజనుల్లో కూడా రకరకాల తెగలు ఉన్నాయి. అలాంటి ఒక తెగనే లంబాడీ వీరినే బంజారులు అని కూడా అంటారు. వారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా వస్తున్న పండుగ తీజ్. ఈ పండుగ లంబాడీ గిరిజనులు మాత్రమే ప్రత్యేకంగా జరుపుకునే పండుగ. ఈ తీజ్ పండుగను ప్రతి యేటా శ్రావణ మాసంలో(ఆగస్టు నెల) రెండో వారం జరుపుతారు. ఇది ప్రత్యేకంగా పెళ్లీడుకు వచ్చిన అమ్మాయిలకు సంబంధించింది.

తీజ్ పండుగ ప్రత్యేకత :

బంజారాల సంస్కృతిని కాపాడుతూ ప్రకృతిని ఆరాధించే మొలకల పండుగ తీజ్. ఈ పండుగ ప్రత్యేకత ఏంటంటే పెళ్లీడుకు వచ్చిన అమ్మాయిలు తమకు మంచి వరుడు దొరకాలనీ తమ దేవతను కోరుకునే పండుగ. ఈ పండుగ ప్రారంభానికి ముందు యువతులందరూ పెద్దల ఆశీర్వాదాలు తీసుకుంటారు. ఇంటింటికీ తిరిగి విరాళాలు సేకరిస్తారు. అంగడికి వెళ్ళి నవ ధాన్యాలు తెచ్చుకుంటారు. వెదురుతో బుట్టలు అల్లుతారు. ఆ బుట్టలను పెట్టడానికి ఒక పందిరి వేస్తారు. ఈ పందిరి తండ నాయకుని ఇంటికి దగ్గరగా వేస్తారు.

పందిరి నిర్మాణం చేశాక, వెదురు తట్టలో పుట్ట మట్టిని తెచ్చి అందులో నవ ధాన్యాలను (బియ్యము, గోధుమలు, కందులు, పెసలు, శెనగలు, బొబ్బర్లు, మినుములు, ఉలవలు, నువ్వులు) వేస్తారు. తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ, ప్రతిరోజు ఉదయం సాయంత్రం మొలకలకు నీళ్లు పోస్తూ పూజిస్తారు.

ఈ కార్యక్రమాలన్నింటికి ఒక అమ్మాయి నాయకురాలిగా బాధ్యతలు తీసుకుంటుంది. పూజ నిర్వహించే అమ్మాయిలు అందరూ తొమ్మిది రోజుల పాటు ఉప్పు, కారం లేని

ఆకుకూరలు మాత్రమే తినాలి. మాంసాహారం తినకూడదు. పూజ అయిపోయే వరకు తండా వదిలి బయటకు వెళ్లకూడదు.

పెళ్లికాని యువతులు అంతా బావికి వెళ్లి పరిశుభ్రమైన ఇత్తడి బిందెల్లో నీళ్లు తెచ్చి పాటలు పాడుతూ, నృత్యం చేస్తారు. ఆ నృత్యం పూర్తయ్యేవరకూ బిందెను కింద పెట్టకూడదు. తరువాత నేరుగా మొలకల బుట్టల పై నీళ్ళను పోయాలి. తరువాత గోధుమలు చల్లిన బుట్టలను తండా నాయకుని ఇంటి ముంగిట్లో వేదికపై పెడతారు. తీజ్ ఉన్న ఇంటి ఆవరణలో తొమ్మిది రోజులపాటు క్రమం తప్పకుండా పూజలు నిర్వహిస్తారు.

తీజ్ పండుగను “సేవా బాయ్ దండియాడి" అనే దేవత జరిపిస్తుందని, తీజ్ బుట్టలను పెట్టించిన దేవతనే స్వయంగా ఈ పండుగను జరిపిస్తుందని నమ్ముతారు.

ఏడో రోజు ‘ఢమోళి’ అనే కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రతి ఇంట్లో బియ్యం పిండితో రొట్టెలు చేసి వాటిని బెల్లంతో కలిపి ముద్దలుగా చేస్తారు. దానినే "చుర్మో" అనీ అంటారు.

తీజ్ పండుగలో భాగంగా నిర్వహించే ‘మేరమల’ పూజ సమయంలో ఇంటి ముందు జొన్నలు నింపిన గోనే సంచుల మీద ఒక చిన్న బిందెతో నీళ్లు పోసి అందులో వేప మండలు వేస్తారు. మేకపోతులను తీసుకువచ్చి గోనే సంచులకు ఎదురుగా నిలబెట్టి దాని తలకు మరియు కాళ్లకు పసుపు, కుంకుమ రాస్తారు. మేక నోట్లో నీళ్లు పోస్తారు, తరువాత బలి ఇస్తారు. మేకపోతులను బలి ఇవ్వడం వారి ఆచారం.

సంప్రదాయ దుస్తులు వేసుకొని తొమ్మిది రోజులు తరువాత నిమజ్జన వేడుకలను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. తొమ్మిదవ రోజు పెళ్లి కానీ యువతులు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఉయ్యాల ఆటలు ఆడుతారు. ఇది బతుకమ్మ ఆటను పోలి ఉంటుంది. నూతన వస్త్రాలను ధరించి సంప్రదాయ నృత్యాలను చేస్తారు, ఆటపాటలతో అలరిస్తారు. నవధాన్యాల మొలకలను తండాలోని ఆలయం వద్ద ఒక చోట పెట్టి భక్తి శ్రద్ధలతో పుజలు చేస్తారు. పెద్దవారు ఈ తంతుకు సహకరిస్తారు.

వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, తండాలు, గ్రామాల్లోని ప్రజలు క్షేమంగా, సుభిక్షంగా ఉండాలని, పశువులకు ఎలాంటి వ్యాధులు సోక వద్దని కోరుతూ పూజలు చేస్తారు.

తీజ్ బుట్టలను తండా లోని చెరువు వద్ద నిమజ్జనం జరిపే చివరి రోజు వేడుకలను చాలా ఘనంగా జరుపుతారు. దీంతో తీజ్ పండుగ ముగుస్తుంది. ఎంత చదువుకున్న వారైనా, నగరాల్లో స్థిరపడ్డ వారు సైతం తీజ్ పండుగ కోసం వారి సొంత తండాలకు బయలుదేరుతారు. ఈ ఆచారాన్ని ప్రతి సంవత్సరం కొనసాగిస్తారు. లంబాడీ గిరిజనుల సమైక్యతకు ప్రతీక ఈ తీజ్ పండుగ.

అమ్మాయి జీవితం

టి. మీనా

II B.A (SHT)

ఒక ఊరిలో అమృత అనే అమ్మాయి ఉన్నది. ఆ అమ్మాయి చూడటానికి అందంగా ఉంటుంది. సాంప్రదాయకంగా, అమాయకత్వంతో ఉంటుంది. కానీ చదువులో మాత్రం తనదే మొదటి స్థానం.

అమృత రెండవ తరగతి చదువుతున్నప్పుడు తన తండ్రి పడుతున్న కష్టాన్ని చూసి, ప్రైవేటు స్కూలు నుండి గవర్నమెంట్ స్కూలుకి మూడవ తరగతిలో చేరింది. 3వ తరగతి చదువుతున్నా అమృత తన చదువుతో పాటు జాతీయ భాష అయిన హిందీ ని కూడా నేర్చుకోసాగింది. అమృతకి ఒక అన్నయ్య కూడా ఉన్నాడు. అమృత అన్నయ్య ఏడవ తరగతి చదువుతున్నాడు. అమృత అంటే తన అన్నయ్యకే కాదు, బంధువులకు కూడా చాలా ఇష్టం.

అమృత ఐదో తరగతి చదువుతున్నప్పుడు ఈ ప్రథమ బహుమతి వచ్చింది. చదువులో అమృత అన్నయ్య కంటే చాలా చురుకుగా ఉంటుంది. ఇది ఇలా ఉండగా, జాతీయ భాష అయిన హిందీలో పరీక్షలు వచ్చాయి. అప్పటికి అమృత ఏడో తరగతి చదువుతుంది. అమృత హిందీ లో రాత పరీక్షలు రాసింది. పరీక్ష అయిపోయాక మౌఖిక (VIVA) పరీక్ష కు హాజరైంది. అడుగుతున్న వ్యక్తి ఆదేశంతో కుర్చీలో కూర్చొని, ప్రశ్న లన్నీటికీ సమాధానం ఇచ్చి, బయటకు వచ్చింది. అమృత బయటకు వచ్చేసరికి అమృత కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. అమృత బయటకు రాగానే అన్నయ్య దగ్గరకు వెళ్ళి, 'వైవా' లో ఏమి అడిగారో అన్నీ చెప్పింది.

అమృత ఎనిమిదో తరగతికి రానినే ఉపాధ్యాయులందరూ కూడా అమృతనే ఇష్టపడి, లీడర్ గా ఉంచారు. చదువులో ఎప్పుడూ ప్రథమ స్థానంలో ఉండే అమృత లీడర్ అయిన

తర్వాత తన తోటి విద్యార్థులతో తనకున్న జ్ఞానాన్ని పంచుకుంది. ఎవరికైనా ఏదైనా అర్థం కాకపోతే చెప్పటం లాంటివి కూడా చేసేది.

ఇది ఇలా ఉండగా, ఒకరోజు అమృత వాళ్ళ నాన్నకి ఆరోగ్యం బాగోలేదు. అమృత వాళ్ళ నాన్నని ఆసుపత్రికి తీసుకెళ్ళారు. ఆరోజు రాత్రంతా అమృతకు నిద్ర రాలేదు. మరుసటి రోజు పరీక్షలు. అమృత చెన్నప్పటి నుండి చాలా సైలెంట్ గా ఉండేది. ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడేది కాదు. ఎవరికైనా, ఏదైనా అవసరమై తనతో మాట్లాడితే, మాట్లాడేది. అమృత పదో తరగతికి వచ్చేసరికి అమృత కి తెలియకుండానే మనసులో బాధపడుతూ ఉండేది. అది మాత్రమే కాకుండా అమృత పెరుగుతున్న కొద్దీ అమృత సైలెంట్ గా ఉండటం కూడా పెరుగుతుంది.

అమృత ఇంటర్మీడియట్ కి వచ్చేసరికి అమృత అధ్యాపకులు కూడా అమృత లాంటి అమ్మాయిని ఎక్కడా చూడలేదని, చాలా మంచి అమ్మాయి అని చెబుతుండేవారు. అధ్యాపకులలో ఒకరు సునామీ వచ్చి అందరూ కొట్టుకుపోతున్నా తన పని తానే చేసుకుంటుంది అనేవారు. దీని అర్థం అమృత మరొకరు విషయాలలో తలదూర్చదు అని అర్థం.

తోటి విద్యార్థులు వారి అధ్యాపకులతో మేము అమృత తో పోటీ పడతాము అంటే, అధ్యాపకులు కూడా అమృతతో పోటీ పడమనేవారు. కానీ, ఒక్కరు కూడా అమృత పై గెలవలేదు, ఎవరికీ తెలియని విషయమేంటంటే అమృత చిన్నప్పటి నుండి అమృతలా ప్రవర్తించేవారు, తనలాంటి వ్యక్తిత్వం ఉండేవారికోసం వెదుకుతూ ఉండేది. ఒకరోజు అనుకోకుండా ఒక అధ్యాపకుడి గురించి విన్నది. ఆ అధ్యాపకుడు బాగా పాఠాలు చెబుతున్న సంగతి అమృతకి తెలిసింది. ఆ అధ్యాపకుని కోసం ఎదురు చూస్తుంది. ఈ విషయం అధ్యాపకుడికి తెలియదు. అమృత తన చివరి పరీక్షలకు కొన్ని రోజుల ముందు ఆ అధ్యాపకుడు అమృత గురించి తెలుసుకుంటాడు. ఆ అధ్యాపకుడు అమృత తన గ్రూప్ కాకపోయినప్పటికీ తన గ్రూప్ విద్యార్థులను ఎలా చూసుకునేవాడూ అలా చూసుకునేవాడు.

ఆ అధ్యాపకుడు అమృతతో తన అనుభవాలను పంచుకునేవారు. అమృత కూడా తన మనోభావాలను ఆ అధ్యాపకునితో పంచుకునేది. తన లాంటి ప్రవర్తన, వ్యక్తిత్వం ఉండటంతో అందరు అధ్యాపకుల కంటే ఈ అధ్యాపకునితో ఎక్కువగా మాట్లాడతూ ఉండేది. ఇంటర్మీడియట్ లో మొదటి స్థానాన్ని సాధించింది. అధ్యాపకులు అందరూ అమృతను మెచ్చుకున్నారు.

అధ్యాపకులకు అమృతకు ఉన్న సమస్యల గురించి తెలిసింది. ఆ అధ్యాపకులు అమృతతో తాము సహాయం చేస్తామని చెప్పడంతో, అమృత చాలా బాధపడింది. ఎందుకంటే అమృత పదవ తరగతి చదువుతున్నప్పటి నుండి ఇంటిలో అమృత వాళ్ళ నాన్న అమృత వాళ్ళ అమ్మతో గొడవపడుతుండేవాడు. అమృత పదవ తరగతి కూడా పూర్తికాకముందే అమృత నాన్న తనకి పెళ్ళి చేయాలని అనుకున్నాడు. ఈ విషయం తెలిసిన అమృత అందుకు నిరాకరించింది. అమృతకు తన తండ్రి పై ఉన్న కోపంతో చదువులో మొదటి స్థానాన్ని సాధించింది. ఇంటర్మీడియట్ అయిపోయేసరికి అమృత తన తండ్రికి దూరమై పోయింది. ఈ విషయాలు తెలిసిన ఆ అధ్యాపకులు అమృతకు సహాయం చేస్తామని చెప్పడంతో, అమృత తనపై వారు జాలి చూపిస్తున్నారేమోనని బాధపడింది.

అమృత ఎందుకు అంత సైలెంట్ గా బాధపడుతూ ఉంటుందో, ఎవరికీ అర్థం అయ్యేది కాదు, అమృత వాళ్ళ అమ్మ తన కూతురైన అమృత ఎందుకు అలా ఉంటుందో తెలియక బాధపడుతూ ఉండేది. అమ్మను అర్థం చేసుకున్న అమృత తన తల్లి దగ్గర అలా ఉండకుండా కొంచెం నవ్వుతూ ఉండేది. అమృత తనకు ఉన్న సమస్యలను అధ్యాపకులతో పంచుకుంటుందేమోనని వారు అనుకుంటున్నారు. కానీ, తన సమస్యలను ఆ అధ్యాపకులతో పంచుకుంటే వారు ఏమనుకుంటారోనని అమృత తన సమస్యలను పంచుకునేది కాదు. అమృతను తోటి విద్యార్థులు అమృత తండ్రి గురించి అడిగినప్పుడు బాధపడుతుండేది. అమృత చుట్టుపక్కలవారు కూడా ను గుచ్చిగుచ్చి అడిగి బాధపెట్టేవారు.

అయినప్పటికీ అమృత తన బాధను మర్చిపోవడానికి పుస్తకాలు చదువుకోవడం, మొక్కలపై 'టైమ్ సస్పెండ్' చేయడం, జంతువులతో ఆడుకోవడం లాంటివి చేస్తూండేది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనగలిగే సామర్థ్యం కలిగి ఉన్న అమ్మాయి. ప్రతి సమస్య నుంచి ఏదో ఒక పాఠం నేర్చుకుంటుంది. అలాంటి సమస్య మరోసారి ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కుంటుంది. ప్రతి వ్యక్తి నుండి మనకు తెలియని విషయాలను నేర్చుకుంటుంది. అలాగే తన అనుభవాలన్నీ, ఇతరులు సమస్యల్లో ఉన్నప్పుడు తెలుపుతూ, వారికి సహాయం చేస్తుంది. అమృత వయసులో చిన్నదే కానీ, అనుభవంలో చాలా పెద్దది. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా అమృత తనను తాను సమర్థించుకొని, ధైర్యంగా ఉంటుంది. ఇది అమృత జీవిత కథ.

ఈ కథలో ఇప్పుడు మనం నేర్చుకోవాల్సిందేమిటంటే, కష్టాల్లో ఉన్నప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి, ఎలా ప్రతీ సమస్య నుండి పాఠం ఎలా నేర్చుకోవాలి, ఇతర వ్యక్తులనుండి మనకు తెలియని విషయాలు ఎలా నేర్చుకోవాలి, ఒక వ్యక్తిలో ఎలాంటి విషయాలను చూడాలి అనేది తెలుస్తుంది. మొత్తానికి నేటి తరానికి అమృత ఒక 'ఇన్స్పిరేషన్'.



మా నమ్మకాలు, సాంప్రదాయాలు (కోయ)

బి. దుర్గాదేవి,
II B.SC (MSCS).

ముగ్గురు వ్యక్తులు చెట్లు నరకడానికి అడవికి వెళ్లారు. కట్టెలు కొట్టి నెత్తిన పెట్టుకొని మధ్యాహ్నం ఇంటికి బయలుదేరారు. దారి మధ్యలో ఒక వ్యక్తి గొడ్డలి మరిచిపోయానని చెప్పి మళ్లీ అడవికి వచ్చాడు. మిగతా ఇద్దరు అడవికి వెళ్ళిన వ్యక్తి కోసం ఎదురుచూస్తున్నారు. ఎంతసేపటికి వెళ్ళిన వ్యక్తి రాకపోవడంతో ఇంటికి వెళ్ళి పోయారు. సాయంత్రం అయింది అప్పటికి రాకపోవడంతో ఇద్దరు కలిసి అడవికి వెళ్ళారు. అడవిలో గొడ్డలి కోసం వెళ్ళిన వ్యక్తి చనిపోయి ఉన్నాడు. ఎలా చనిపోయాడు అన్నది ఎవరికి తెలీదు ఇప్పటికీ అది అంతుచిక్కని రహస్యమే.

అక్కడ మానవునికి అంతుచిక్కని పెనుమార్పు ఏదో జరిగింది. ఈ సంఘటనను కొంతమంది వ్యక్తులు నాస్తిక కోణంతో చూస్తే, మరి కొందరు హేతువాద దృష్టితో పరిశీలిస్తున్నారు. ఎన్నో ఊహలు అక్కడి మనుషుల మదిలో. మా గ్రామ ప్రజలకు ఆలోచనకు అంతుచిక్కని సమస్య ఇప్పటికి కొనసాగుతూనే ఉంది.

ఇంతకీ ఆ ఊరి పేరేంటో చెప్పలేదు కదూ....తాళ్ళగూడెం, మా స్వగ్రామం...... మా గ్రామంలో వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. మా గ్రామంలో కోయ భాష మాట్లాడుతారు. మా గ్రామంలో ప్రత్యేకమైన గ్రామ పండుగలు ఉన్నాయి. అవి.

1) కొలుపు: కొలుపు మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామ దేవత " ముత్యాలమ్మ తల్లి " కి చేసే పూజ. ఆ రోజు మేక లేదా గొర్రెకు స్నానం చేయించి, పసుపు, కుంకుమ బొట్టు పెట్టి మెడకి వేపాకులు, పూలతో కట్టిన దండ వేస్తారు. బోనం (భోజనం) వండి ఆ జంతువుకు పెట్టి బలి ఇస్తారు. ఆ రోజు పశువులకు పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి కోడిని ఇస్తారు.

2) భూమి పండుగ: ఈ పండుగ భూమి దున్ని పంట వేయడానికి ముందు చేస్తారు. ముందు రోజు ఆడవాళ్ళు గ్రామ దేవత దగ్గరికి వెళ్ళి నీళ్ళతో రాళ్లను, చెట్ల మొదళ్లను కడిగి, పసుపు కుంకుమతో బొట్టు పెడతారు. మరుసటి రోజు పొద్దున వాకిలి ఊడవ కూడదు, వాకిలి ఊడిస్తే గ్రామ దేవత ఇంట్లోకి రాదు అని నమ్మకం. ఇంట్లో మగవాళ్లు బాణాలు పట్టుకొని మూడు లేదా నాలుగు రోజులు అడవికి వేటకు వెళతారు. వాళ్ళు వేటకు వెళ్ళిన తర్వాత వాకిలి ఊడవాలి. మగవాళ్లు వేటనుంచి ఎద్దైన జంతువును వేటాడి తెస్తే ఆ జంతువు కార్జమ్ (కాలేయం) దేవతకు పెట్టి మిగతా మాంసం అందరూ పంచుకుంటారు.

3) పచ్చ పండుగ: కొత్తగా పండిన కూరగాయలు తినడానికి చేస్తారు. పండుగ చేయకుండా కొత్తగా పండించినవి ఏమీ తినకూడదు. ముందుగా చనిపోయిన పెద్దలకి కొబ్బరికాయ కొట్టి, మొక్కి తరువాత రోజు నుంచి కొత్త కూరగాయలు తింటారు. వినాయక చవితి పండుగ అయిపోయిన తర్వాత ఈ పండుగ చేస్తారు.

4) చుక్కుడు కాయ పండుగ: ఈ పండుగకి గ్రామ దేవత దగ్గరికి వెళ్ళి నీళ్ళతో కడిగి రాళ్లను, చెట్టు మొదళ్లను నీళ్ళతో కడిగి, పసుపు కుంకుమ తో బొట్టు పెడతారు. ఇంటికి వచ్చి చనిపోయిన పెద్ద వాళ్ళ సమాధుల దగ్గరికి వెళ్ళి చుక్కుడుకాయ అన్నం పెట్టి, కొబ్బరికాయ కొడతారు.

మా నమ్మకాలు : నారు పోసేటప్పుడు, పీకేటప్పుడు కొబ్బరికాయ కొడతారు.

- దీపావళి పండక్కి పరమాన్నం, పులగం వండి పొలంలో చల్లుతారు.
- నార కోసేటప్పుడు కొంచెం నార కోసి కొబ్బరికాయ కొట్టి, పరమాన్నం, పుగలం, బియ్యం పిండి అరిసెలు పెట్టి, కోడిని ఇస్తారు.

పండ్లు: మా గ్రామంలో కాలానికి అనుకూలంగా పండ్లు దొరుకుతాయి. అవి తినడం వల్ల పుష్కలంగా పోషకాలు లభిస్తాయి. వెలగ పండు, పరికి పండ్లు, జిన్ని పండ్లు, రేగి పండ్లు,

పూస పండ్లు, పాల పండ్లు, సీమచింత పండ్లు, రామ ఫలం, తునికి పండ్లు, పులుసూర్ పండ్లు, పంచోర్ పండ్లు మొదలైనవి దొరుకుతాయి.

వనమూలికలు: మా గ్రామంలో పండ్లు మాత్రమే కాకుండా చాలా వనమూలికలు కూడా దొరుకుతాయి. ఈ వనమూలికలు మా గ్రామంలో కొంత వైద్యానికి ఉపయోగపడతాయి.

మా గ్రామ కట్టుబాట్లు, సంప్రదాయాలు, ఆచారాలు, విధివిధానాలు మా పూర్వీకులు ఎలా ఆచరించారో, ఇప్పటికి మా గ్రామ ప్రజలు అదేవిధంగా ఆచరిస్తున్నారు. ఇలాంటి నమ్మకాలు మనసుకు స్వాంతన నిస్తాయి. అందరూ ఒకచోట కూడి కష్టం సుఖం మాట్లాడుకునే అవకాశం ఇస్తాయి. ఎంత చదువుకున్న వారైనా ఇప్పటికీ వాటిని పాటిస్తారు. మా ముందు తరాలకు అందిస్తాము. మీరూ మీ ఆచార వ్యవహారాలకు కట్టుబడి ఉండండి. అవి మన భాషలోనే ఉంటాయి. అమ్మ లాంటి భాషను మరిచిపోతే ఇలాంటి ఒక సంస్కృతి మనకు దూరమవుతుంది.

మా గ్రామ దేవత

నాటు తుపాకులు, బాణాలతో యువకుల సందడి

పండుగ జరిగే ప్రదేశం

About Mother – ماں

Shaik Asma,
II B.A (TTM).

ماں ایک ایسی غزل ہے جو سننے والوں کے دلوں میں اتر جاتی ہے
ہر دل کے درد کو دور کر دیتی ہے ماں

گود سے گور تک ہر بات سکھاتی ہے ماں
ہر روز ایک نیا لفظ بتاتی ہے ماں

زندگی کے سفر میں گردشوں کے دھوپ میں
جب سایہ کوءی نہیں ملتا تو یاد آتی ہے ماں

دعاءیں بھی راستے میں ٹھر جاتی ہیں دل دکھاے تو ماں کا
کامیابی کی امید مت رکھنا دل رلا کر ماں کا

ماں کی قدر کرنا جانلو اے نوجوانوں
ہر چیز تمہاری قدر کرے گی اے نوجوانوں

వివరణ (Explanation):

తల్లి శ్రోతల హృదయాలను హత్తుకునే కవితా
తల్లి ప్రతి హృదయ బాధను తొలగిస్తుంది

వడి నుండి సమాధి వరకు ప్రతిదీ నేర్పుతుంది అమ్మ
రోజూ ఒక కొత్త మాట చెబుతుంది అమ్మ

జీవిత ప్రయాణంలో,తిరిగే ఎండలో,
ఏ నీడ లేనప్పుడు, తల్లి గుర్తుకువస్తుంది

ప్రార్ధనలు కూడా ఫలించవు తల్లి హృదయాన్ని నొప్పిస్తే
అమ్మ మనసు బాధపెట్టి, విజయం కోసం ఆశించవద్దు.

నీ తల్లికి ఎలా విలువ ఇవ్వాలో తెలుసుకో ఓ యువతా
ప్రపంచం అంతా నీకు విలువనిస్తుంది.

DADDY

S. SAI ASRITHA,
II B.Sc., Data Science.

Daddy, strong and full of care,
With a heart so big and rare.
Guiding me with love so true,
Always there to see me through.

His hugs are warm, his laughter bright,
He's my hero day and night.
A helping hand, a loving guide,
With daddy by my side, I'll always stride.

In his arms, I find solace and peace,
His love for me will never cease.
Daddy, my rock, my guiding light,
Forever grateful, day and night.

SARAH'S TRIUMPH TALE

G.KEERTHANA,

II BSC, DATA SCIENCE.

In a bustling city, there lived a young woman named Sarah who had a fervent passion for running. Her dream was to compete in the city's annual marathon, but she faced a significant hurdle. Sarah had never been the fastest runner, and she often found herself discouraged by her slow progress.

Her favourite character and source of motivation was Coach Jackson, a retired marathon champion who was known for his wisdom and dedication to helping aspiring runners achieve their goals.

One sunny day, Sarah approached Coach Jackson with a heavy heart. She shared her dream of running in the marathon but expressed her doubts about her abilities. Coach Jackson, with a warm smile, agreed to be her coach and mentor.

Under Coach Jackson's guidance, Sarah embarked on a rigorous training regimen. She woke up before dawn, rain or shine, and pushed herself to her limits every day. Coach Jackson instilled in her the importance of discipline, consistency, and self-belief.

Months passed, and Sarah's progress was slow but steady. Doubts still lingered, but Coach Jackson was always there to provide guidance and motivation. He shared stories of his own struggles as a young runner and how he had learned to overcome self-doubt.

Finally, marathon day arrived. As Sarah stood at the starting line, she felt a mix of excitement and anxiety. Coach Jackson's words echoed in her mind: "Believe in yourself, Sarah. You've put in the hard work, and today is your day."

The marathon was gruelling, and Sarah faced moments of exhaustion and self-doubt. But with each step, she drew strength from her determination and the wisdom of Coach Jackson. The cheering crowd and her fellow runners served as a source of inspiration.

As Sarah crossed the finish line, tears of joy streamed down her face. She had not only completed the marathon but had also shattered her own doubts and limitations. Coach Jackson embraced her, saying, "Remember, Sarah, motivation comes from within. It's the belief in yourself and the persistence to keep moving forward that makes dreams a reality."

The moral of this story is that motivation is not just about external factors but also about self-belief and the guidance of mentors. Sarah's journey, guided by Coach Jackson's wisdom and unwavering support, is a testament to the power of determination and self-motivation. It reminds us that with the right mind-set, even the most challenging dreams can be achieved.

అతను నా తండ్రి కాదు.....

సి.హెచ్. అఖిల,

II B.Com (G).

అనగనగ ఒక ఊరిలో సాంబయ్య, లక్ష్మమ్మ అనే భార్యాభర్తలు ఉండేవారు. వారిది దీనపరిస్థితి కూలికి పోతేనే కూడు. వీరు ఇద్దరు అన్యోన్యంగా జీవనం సాగిస్తుండగా, లక్ష్మమ్మ గర్భం ధరించింది. ఇంక సాంబయ్య మాత్రం రోజు కష్ట పడేదానికంటే ఎక్కువ కష్టపడతాడు. రోజులు భారంగా గడుస్తున్నాయి. లక్ష్మమ్మకి పురిటి నొప్పులు వచ్చాయి. ఆ నొప్పులు భరించలేక లక్షమ్మ బిడ్డకి జీవం పోసి తను చనిపోయింది.

సాంబయ్య ఆ బిడ్డను తీసుకొని ఏడుస్తాడు. తన బిడ్డ ఎంతో పేరు ప్రతిష్టలు సంపాందించాలని 'కీర్తి' ఆ అని పేరు పెడతాడు. ఆ బిడ్డకి కష్టం అంటే ఏమిటో తెలియకుండా పెంచాలని తాను ఒక పూట తిని ఆ బిడ్డకి మూడు పూటల తిండి పెట్టేవాడు.

కాలం సాగుతున్న క్రమంలో సాంబయ్య బిడ్డ కీర్తి పెద్దవుతుంది. ఆమే పై చదువుల కొరకు 'సిటి' కి వెళ్ళిలని ఆశపడుతుంది. తండ్రి పరిస్థితి కడుపుకి కూడు కావాలంటే కూలి చెయ్యాల్సిందే. అంటువంటి పరిస్థితిలో కూడా ఆమెను చదువుకోవడానికి పంపిస్తాడు. పస్తులుండి, రాత్రి నిద్రమాని కీర్తి ఉన్నతి కోసం పని చేసేవాడు సాంబయ్య.

కీర్తి 'సిటీ' వెళ్ళిన తరువాత అక్కడి వాతావరణానికి అలవాటు పడుతుంది. తన స్నేహితులను చూసి తాను ఎక్కడ నుండి వచ్చిందో ఆ సంగతి మరచి తాను కూడా 'luxury life' చూడాలని ఆశ పడుతుంది. తండ్రి పరిస్థితిని అర్థం చేసుకోకుండా, డబ్బులు కావాలని ఉత్తరాలు రాస్తుంది. మరింత కష్ట పడుతూ కూతురికి డబ్బు పంపిస్తుంటాడు సాంబయ్య.

ఓ రోజు స్నేహితులందరూ తమతమ కుటుంబాల గురించి చెప్పుకుంటూ, కీర్తిని కూడా అడుగుతారు. అప్పుడు కీర్తి తనలో తాను "వీళ్ళంతా చాలా ఉన్నత కుటుంబాల నుండి వచ్చారు. నేను నిజం చెపితే నన్ను అసహ్యించుకుంటారు". కాబట్టి, నేను ఉన్నత కుటుంబం నుండి వచ్చాను అని, తన తండ్రి పెద్ద అధికారి" అని చెపుతుంది.

కొంతకాలానికి కీర్తికి ఒక అబ్బాయి పరిచయం అవుతాడు. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారుతుంది. తరువాత కీర్తి తన స్థితిని మరచి ఆ అబ్బాయితో చట్టపట్టాలు వేసుకొని జల్సాగా తిరుగుతుంది.

ఒక రోజు సాంబయ్య కీర్తిని చూడాలని ఆశపడతాడు. పొద్దున్నే చద్దన్నం తిని రైలు ఎక్కి 'సిటీ' బయలుదేరుతాడు. కాలేజీ హాస్టల్ వద్దకు చేరుకుంటాడు. గేట్ వద్ద 'వాచ్ మెన్' 'మీకు ఎవరు కావాలి?' అని అడుగుతారు. అప్పుడు సాంబయ్య 'నేను కీర్తి కోసం వచ్చాను, తను నా ఒక్కగానొక్క కుమార్తె' అని చెపుతాడు. 'వాచ్ మెన్' కొంత సమయం కూర్చోండి. వారికి college ఇంకా అయిపోలేదు. అని చెబుతాడు.

5.30 ని. కి అందరూ హాస్టల్ కు వస్తారు. కీర్తి మాత్రం రాదు. కొద్దిసేపటి తరువాత ఒక్కొక్కరుగా అందరు వస్తారు. కాని కీర్తి మాత్రం రాదు. వాచ్మెన్ కీర్తి రూమ్ వారికి కీర్తి తండ్రి వచ్చారని చెప్పమంటాడు. కీర్తి మిత్రులు ఆయనను చూసి లోపలికి వెళ్ళిపోతారు, కీర్తి రాలేదు.

సమయం 9 గంటలు అవుతుంది...... కీర్తి జాడ లేదు. 10....., 11...... గంటలు ఇలా సమయం గడిచిపోతుంది. కీర్తి రావడం లేదు, రాతి 12 గంటలు అయ్యింది సాంబయ్య కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నాడు, కడుపులో ఆకలి, మనసులో ఆందోళన, ఏమి చేయాలో పాలుపోలేదు కూతుర్నే తలుచుకుంటూ అక్కడే గోడకు ఒరిగాడు, కళ్ళు మూతలు పడుతున్నాయి, చీమ చిటుక్కుమన్నా ఉలిక్కిపడి లేస్తున్నాడు. కాలం కరిగిపోతుంది.

సుమారు ఒంటిగంట సమయంలో ఒక బైక్ శబ్దం వచ్చింది. సాంబయ్య ఆ శబ్దానికి లేచాడు. ఆ బైక్ మీద నుండి ఒక అమ్మాయినా, ఒక అబ్బాయి దిగడం చూశాడు. ఆ అమ్మాయి ఎవరో కాదు, తను అల్లాదు ముద్దుగా పెంచుకొన్న తన కుమార్తె. వారిని అలా చూసిన ఆయన గుండె పగిలిపోయింది కుప్పకూలిపోయాడు. . అప్పుడు కీర్తి తన తండ్రిని గమనించకుండా రూమ్ లోనికి వెళ్ళి పోయింది.

తెల్లవారాక కీర్తితో స్నేహితులు నిన్న సాయంత్రం మీ నాన్న వచ్చారు. నీ కోసం ఎదురుచూస్తున్నాడు. పద వెళ్ళి మాట్లాడుదాం అన్నారు. అందురు కలిసి గేటు దగ్గరకు వెళతారు. తరువాత కీర్తి వాళ్ళ నాన్నని చూసి నువ్వు ఇప్పుడు ఎందుకు వచ్చావు? అని అడుగుతుంది. తన స్నేహితులవైపు తిరిగి వారితో కీర్తి “ఈయన మా నాన్న కాదు, మా ఇంట్లో పనివాడు” అని చెబుతుంది. తరువాత ఆయన దగ్గర ఉన్న డబ్బును తీసుకొని అతనిని పంపివేస్తు "ఇంకెప్పుడూ రావద్దు" అని చెపుతుంది.

ఆ మాటలు విన్న సాంబయ్య ఎంతో మనోవేదనతో అక్కడ నుండి బయలుదేరుతాడు. తన కళ్ళ ముందు తన కూతురే కనబడుతుంది. తన చెవులతో తన కూతురు తన మిత్రులతో చెప్పిన మాటలే రొదపెడుతున్నాయి, కూతురి వికృత రూపం కళ్ళముందు కదలాడుతుంటే, వికలమైన మనస్సుతో ఇంటికి బయలుదేరాడు సాంబయ్య రైల్వే స్టేషన్ వైపు నడక సాగించాడు. కలత చెందిన మనస్సుతో ఎటు నడుస్తున్నాడో తెలియకుండా వెళుతున్నాడు. రైలు పట్టాల మీద వెళుతుండగా రైలు శబ్దం తనకు వినబడడం లేదు. తన కూతురు మాటలే వినిపిస్తున్నాయి. ఇంతలో రైలు సాంబయ్యను గుద్దింది. సాంబయ్య మరణించాడు.

కీర్తి తయారయ్యి college కి బయలు దేరుతుంది. కీర్తి వెళ్తున్న దారిలో రైలు పట్టాల దగ్గర చాలా మంది గుమికూడారు. కీర్తి కూడా వెళ్ళి చూసింది, చనిపోయింది ఎవరోకాదు కీర్తి తండ్రి. బాధను వ్యక్త పరచలేక, ఏడవలేక అలానే చూస్తూ ఉండిపోయింది. మున్సిపాలిటీ వాళ్ళు అనాధ శవంగా భావించి తీసుకొని వెళ్ళి అంతిమ సంస్కారాలు చేశారు. కీర్తి జీవితం పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టయింది. కేవలం Luxury life కావాలని కోరుకోవడమే ఇలాంటి పరిస్థితి కి దారితీసింది. ఒంటరి కీర్తి జీవితాంతం కుమిలిపోతూనే ఉంది. చేజారిన జీవితం మళ్ళీ రాదుగా....

గిడుగు వేంకట రామమూర్తి

యం. అనూష,

II B. A(SHT).

గిడుగు వేంకట రామమూర్తి తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు. ఈయన 1863 ఆగస్టు 29 న శ్రీకాకుళానికి ఉత్తరాన ఇరవై మైళ్ల దూరంలో ముఖలింగ క్షేత్రానికి దగ్గరలో ఉన్న పర్వతాలపేట గ్రామంలో జన్మించారు. ఈయన జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటాము. ఈయన తండ్రి వీర్రాజు, తల్లి వెంకమ్మ. తండ్రి వీర్రాజు పర్వతాలపేట లో రెవెన్యూ అధికారిగా పనిచేశారు.

రామమూర్తిగారికి పర్వతాలపేట లోనే అయిదో ఏట, అయిదో నెల అయిదో రోజున 1868 లో శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం జరిగింది. 1874 లో పదకొండు, పన్నెండేళ్ల వయస్సులో ఉపనయనం జరిగింది.

1875 లో తండ్రి మరణించడంతో విశాఖలోని తన మేనమామ ఇంటికి వెళ్లారు. అక్కడ ఉన్నత పాఠశాలలో చేరారు. పుస్తకాలు చదవడం, కొత్త విషయాలు తెలుసుకోవడం పై ఆయనకు ఆసక్తి. ఆ ఆసక్తి తోనే 'ముఖలింగ' దేవాలయాల పైనున్న శాసనాలను స్వంతంగా చదివి అర్థం చేసుకునేవారు. పదవ తరగతి పూర్తి చేసిన తరువాత ప్రైవేట్ టీచర్ గా పనిచేశారు.

రామమూర్తిగారికి పన్నెండేళ్ళు సర్వీసున్నా బియ్యే పూర్తి చేయలేదనే లోటు ఉంది. అందుచేత స్కూలులో కూడా తన ఉన్నత స్థానాన్ని పొందలేకపోయారు. జీతం నష్టం మీద ఏడాది పాటు సెలవుపెట్టి చెన్నపట్నంలో ప్లీడరీ చదువుకుంటానని స్కూలు అధికారులకు చెప్పారు. తమ భార్యనూ, అప్పటికే కలిగిన ముగ్గురు కుమారులను భీమునిపట్నంలో ఉండమన్నారు.

రామమూర్తిగారు పర్లాకిమిడి వదలి వెళ్ళడం స్కూలువారికి ఇష్టం లేదు, అందుచేత వారికి ఉన్నత హోదాను ఆయనకు ఇస్తామని చెన్నపట్నం ప్రయాణాన్ని ఆపుచేయించారు. పట్టుదలతో డిగ్రీ distinction లో పూర్తి చేశారు. ఆనంద గజపతి మహారాజు కాలేజీలో అధ్యాపకుడిగా చేరారు.

తెలుగుభాషా బోధనను రోజు మాట్లాడుకునే వ్యావహారికంలో చేయాలనేది ఆయన ప్రయత్నం. 1907 లో ఉత్తర కోస్తా జిల్లాలకు స్కూల్ ల ఇన్స్పెక్టర్ గా వచ్చిన జె.ఎ. యేట్స్ అనే బ్రిటిష్ అధికారి నుండి రామ్మూర్తి గారికి మద్దతు లభించింది. తెలుగు బాషకు ఆయన చేసిన సేవలకు గుర్తుగా మద్రాసు ప్రభుత్వం "రావు బహద్దూర్" అనే బిరుదుతో అయినను సత్కరించింది.

రామ్మూర్తి ఆశయాన్ని గుర్తించిన శ్రీనివాస అయ్యంగార్ గురజాడ అప్పారావు. మరికొందరితో కలిసి వ్యవహారిక భాషలో బోధన ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఇందుకోసం తెలుగు అనే పత్రికను ప్రారంభించారు.

ఈ ఉద్యమం ప్రభావంతో అప్పటివరకు గ్రాంథిక భాషలో నిర్వహించే పరీక్షలు వ్యవహారిక భాషలోనూ రాసే వీలు కలిగింది. దాంతో స్కూలు, కాలేజీ పాఠ్యపుస్తకాలు వ్యావహారిక భాషలో విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి.

ఒక సవరు పిల్లవాడిని తన ఇంట్లో ఉంచుకోని అతడి దగ్గర స్వచ్ఛమైన సవర భాష నేర్చుకున్నారు? ఇంటి దగ్గర నేర్చుకోవడమే కాక సవరల మధ్య వారి దేశంలో తిరిగి సవర భాష, వారి పాటలు, ఆచార వ్యవహారాలు ప్రత్యక్షంగా అధ్యయనం చేసారు. వేసవి సెలవులలో సవరలతో కొండల మీదనే గడిపారు. ఇంటికి తిరిగి వచ్చాక రామమూర్తిగారికి మలేరియా జ్వరం పట్టుకొని మూడు మాసాలు పీడించింది. దాని నివారణకు 'క్వినైన్' మందు వాడటం వలన చెవుడు వచ్చింది. ఆరోగ్యం చెడినా వారు తమ పరిశోధనలు మానలేదు.

రామూర్తిగారిని కాలేజిలో చరిత్ర పర్యవేక్షకులుగా నియమించారు. రామమూర్తిగారు చరిత్ర పాఠాలలో అంతకు ముందే నిపుణులు కనుక తమ సవర భాషా పరిశోధనలూ, చారిత్రక పరిశోధనలూ కొనసాగించారు. వారి పరిశోధనను ప్రామాణికమైనదని , ప్రభుత్వం వారు గుర్తించారు.

శాసనాలు పరిశోధించినా చరిత్ర ను మధించినా అది ప్రజలకోసం చేయాలి. దేశమంటే మనుషులన్న సత్యం తొలినుంచీ గిడుగూ గురజాడలకు తెలుసు. అందుకే సాంఘిక సామాజికశాస్త్ర పరిశోధనలు కూడా శాసన పరిశోధనతోపాటు గిడుగువారు ప్రారంభించారు . సవరల గురించి ఇతర కొండజాతులవారి గురించి రామమూర్తిగారు ఉత్తరోత్తరా రాసిన అనేక వ్యాసాలను ప్రామాణికంగా చెబుతారు.

చారిత్రక పరిశోధనలు చేస్తున్న కాలంలో మూర్తిగారు సాంఘిక సేవలను, సాంస్కృతిక కార్య క్రమాలను విస్మరించలేదు. 1894లో గవర్నరుగారు పర్లాకిమిడి వచ్చినపుడు సవరల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం వారు సవరల దేశంలో బడులు పెట్టాలన్న వినతిని సమర్పించారు. గవర్నరు సముఖత చూపించినా జిల్లా కలక్టరు అడ్డు తగిలాడు.

రామమూర్తికి చిన్నప్పటి నుంచి విద్యాసక్తి, కార్యదీక్ష, సత్యాన్వేషణం ప్రధాన లక్షణాలు. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలో తీసుకు వచ్చి బాషలో ఉన్న అందాన్ని తెలియచెప్పిన మహనీయుడు.

ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషోద్యమానికి మూల పురుషుడు, బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘ సంస్కర్త, హేతువాది అయిన వీరిని ఎన్నో అవార్డ్ లు వరించాయి. 1934లో ప్రభుత్వం 'కైజర్ ఎ హింద్' బిరుదు ఇచ్చింది. 1913 లో 'రావు సాహెబ్' బిరుదు ఇచ్చింది. అలాగే 1938 లో ఆంధ్ర విశ్వకళాపరిషత్తు కళాప్రపూర్ణతో గౌరవించింది. అమ్మ ప్రేమలా స్వచ్ఛమైనది, చిన్నారుల నవ్వులా అచ్చమైనది, అమృతం కంటే తీయనైనది మన తెలుగు. ఆ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన ధీరుడు మన గిడుగు.

గజదొంగ

ద్రాక్షవల్లి,

II B. Sc (MPE).

ఒక అందమైన పల్లెటూరు చుట్టు కొండలు, వాగులు, ఎటు చూసినా పచ్చదనంతో నిండిపోయి వుంటుంది ఆ వూరు. ఆ ఊరి పేరు వినుకొండ. అక్కడే నివాసం ఉంటున్న ప్రజలలో ఒక కుటుంబం చాలా రాముది, రాము భార్య సత్య. కొత్తగా పెళ్ళయిన రాము సత్య ల జంట చాలా సంతోషంగా నివసిస్తున్నారు. తల్లితండ్రులు లేని రాముకి సత్యనే ప్రపంచం సత్యకి కూడ తల్లి తండ్రులు లేరు సత్యకి కూడా రామునే ప్రపంచం. రాము సత్యలది ప్రేమ విహహం. వీరికి పెళ్ళయిన ఏడాదికి ఒక కొడుకు పుట్టాడు. అతని పేరు శివ. రాముకి చాలా ఆనందం వేసింది. కొడుకు పుట్టాడని. రాము శివను చాలా అల్లారు ముద్దుగా చుసుకుంటున్నాడు. అలా అలా శివ పెరిగి పెద్ద అయ్యాడు ఇప్పుడు శివకి 5 సంవత్సరాలు.

ఆనందంగా ఎటువంటి సమస్యలు. లేని రాము ఒకరోజు పనికి వెళ్ళి వస్తుండగా పాము కరిచి చనిపోయాడు. ఏమిచేయాలో పాలుపోని సత్య కూలీ పనులు చేసుకుంటూ శివను INTER వరకు చదివించింది. ఒకరోజు తానూ రామూనే తలుచుకుంటూ కృశించి మరణించింది. ఏమిచేయాలో పాలుపోని శివ ఆదరించేవారు, మార్గదర్శనం చేసేవారు లేక సమాజం మీద కాసిని, కోపాన్నీ పెంచుకొని సంఘు వ్యతిరేక శక్తిగా మారాడు. చిన్న చిన్న దొంగతనాలతో మొదలుపెట్టి పెద్ద దొంగగా మారాడు. దోపిడీలు స్మగ్లింగ్ చేయడం లాంటి అసాంఘిక కార్యకలాపాలు చేయసాగాడు.

ఈ అరాచకాలు ఎంతోకాలం సాగవుగా, ఒకరోజు పోవలీసులు మాటువేసి పట్టుకున్నారు. ప్రస్తుతం జైల్లో తల్లిదండ్రులను తలచుకుంటూ చింతిస్తున్నాడు. తల్లిదండ్రులుంటే నేను ఉన్నతంగా ఏడిగేవాన్ని కదా అని మదనపడుతున్నాడు. ఇప్పుడు తప్పును గ్రహిస్తే ఏమిలాభం. పడాల్సిన శిక్ష పడ్డాక. ఇక్కడ మనం తెలుసుకోవాల్సింది ఒక్కటే. తల్లి తండ్రి లేకపోతే మంచి మార్గంలో నడవరు. కాబట్టి తల్లి తండ్రి లాంటి మంచి వ్యక్తుల మార్గదర్శకత్వం అయినా ఉండాలి. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రేమతో అవసరాలను తీరుస్తూనే కాదు, ఆత్మవిశ్వాసంతో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోనేట్టు పెంచాలి.

"ఎవరో వస్తారని......"

టి. అనిత

II B. Sc. (BTBC)

అనన్య అనే అమ్మాయి ఒక పల్లెటూరులో జీవించేది. వాళ్ళ వంశంలో, అనన్య తరంలో ఆమె మొదటి అమ్మాయి. లేకలేక పుట్టింది అని ఎంతో ప్రేమగా, సుకుమారంగా పెంచారు. తను పుట్టిన సంవత్సరానికి వాళ్ళ పిన్ని వాళ్ళకు, అత్త వాళ్ళకు పిల్లలు పుట్టారు. వాళ్ళ కుటుంబం చాలా పెద్ది. చామనచ్ఛాయ రంగుతో, పొడవాటి జుట్టుతో బొద్దుగా ఉంటుంది అనన్య.

అనన్య వాళ్ళ అమ్మ, నాన్న వ్యవసాయ పనులు చేయడానికి వేరే వేరే ఊళ్ళు వెళ్ళేవాళ్ళు. అందుకని ఆమె ఎక్కువగా వాళ్ళ పెద్దనాన్న రాజయ్య వాళ్ళ ఇంట్లో ఉండేది. రాజయ్య కు పిల్లలు లేకపోవడంతో అనన్యను అల్లారుముద్దుగా పెంచాడు. ఒక్కపని కూడా చేసేది కాదు. ఆ ఊరి జనం ఆమెను రాజయ్య కూతురే అనుకునేవారు. రాజయ్య సైకిల్ షాప్ లో పనిచేస్తే, రాజయ్య భార్య ఊరు ఊరు తిరిగి పండ్లు అమ్మేది.

కొన్నాళ్ళకు రాజయ్యకు సంతానం కలిగింది. ఒక మగబిడ్డ పుట్టాడు. తను బడికి వెళ్ళి చదువుకునే సమయంలో ప్రభుత్వం వాళ్ళు రైతులకు ఉచితంగా గేదె లను పంపిణీ చేశారు. అలాగే అనన్య వాళ్ళ నాన్నకు కూడా రెండు గేదెలు ఇచ్చారు. అందరూ పనికి వెళతారు కాబట్టి వాటిని చూసుకోవడానికి అనన్యను బడి మాన్పించారు. కొన్నాళ్ళకు ఆమెకు ఒక చెల్లి తమ్ముడు పుడతారు. తాను గేదెలను కాయడానికి వెళ్ళే సమయంలో తన స్నేహితులు బడికి వెళ్తూ, తనని చూసి నవ్వేవారు, సిగ్గుతో తలవంచుకొని పోయేది అనన్య.

కొన్నాళ్ళకు అనన్య పెరిగి పెద్దదయింది పెళ్లీడుకు వచ్చింది. రాజయ్య ప్రోద్బలంతో, తండ్రి పట్నంలో ఉంటున్న చెల్లెలి కొడుక్కి ఇచ్చి పెళ్లి చేశాడు సుఖపడుతుందని. అత్తమామలకు, ఆడపడుచులకు సేవచేయడం లోనే ఆమె జీవితం కరిగిపోయింది. ఒక ముద్దూ ముచ్చటా లేకుండా పోయింది. అంతలోకే ఇద్దరు పిల్లల తల్లయింది. పెద్దనాన్న, తండ్రి, పెద్దమ్మా.....ఇలా తనకు నా అనుకున్న వాళ్ళు ఒక్కొక్కరుగా దూరమయ్యారు. ఒక్కొక్కరి ప్రేమనూ కల్పోయింది.....అనుమానపు మొగుడితో ఎక్కువకాలం ఉండలేకపోయింది, పల్లెటూరి మొద్దు అంటూ హేళన చేసి హింసించే వారిని వదిలివేయాలని నిర్ణయించుకుంది.

ఇంట్లో పిల్లల్ని చూసుకోవడానికి తల్లిని పిలిపించుకుంది. పొద్దంతా నాలుగిళ్ళల్లో పనిచేసుకుంటూ, సాయంత్రాలు చదువుకోవడం మొదలు పెట్టింది. తను పనిచేసే యజమానుల ప్రోత్సాహంతో డిగ్రీ పూర్తి చేసింది. స్వంతంగా కూరగాయల బండి పెట్టుకొని స్వంత కాళ్లపై నిలబడింది.

గేదెలని పెంచిన అనుభవంతో, ఊళ్ళో ఉన్న ఇల్లు అమ్మి రెండు గేదెలని కొని పాల వ్యాపారం మొదలు పెట్టింది. పగలూ రాత్రీ కష్టపడింది. ఆ శ్రమ ఊరికే పోదుగా , 'ఇంతింతై వటుడింతై.....' అన్నట్టు ఆమె వ్యాపారం దినదినాభివృద్ధి చెందింది. నేడు "అనన్య గ్రూప్ ఆఫ్ కంపనీస్" కి అనన్య 'మేనేజింగ్ డైరెక్టర్' పిల్లలిద్దరూ ఉన్నత చదువులకై విదేశాలకు వెళ్లారు.

ఒకప్పుడు తనను చూసి నవ్విన వారికి ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకుంటుంది. తనలాంటి ఎందరో అమ్మాయిలకు తానే భవిష్యత్తు అయ్యి చదివిస్తుంది. ఒకప్పుడు వేలెత్తి చూపినవారు ఆమె చెంత అణగిణిగి ఉంటున్నారు. ఇదంతా ఒక్క రాత్రిలో సాధ్యపడలేదు, దీని వెనుక గుండెలు బద్దలయ్యే వాస్తవాలు, కఠోరశ్రమ ఉన్నాయి.

"ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా....." రేడియోలో శ్రావ్యంగా పాట వినిపిస్తుంది. ప్రశాంతమైన మనసుతో, ఆత్మ సంతృప్తితో పాటను ఆస్వాదిస్తుంది అనన్య.

ఆడపిల్ల ఒక ఆట బొమ్మా ?

సి.హెచ్. సుధ
III B.A (HEP)

నేను పుట్టగానే కొందరు మహాలక్ష్మి పుట్టింది అంటూ పొంగిపోయారు
మరికొందరు దరిద్ర దేవత పుట్టింది అంటూ పెదవి విరిచారు

కొందరు నేను ఎదురోస్తే అంతా మంచే జరుగుతుందని సంతోషపడ్డారు
మరికొందరు అనర్థాలకు సంకేతంగా నన్ను చిత్రించారు

నేను పెరిగి పెద్దయ్యే కొద్దీ ఈ విభిన్న భావనలతో
నా చిన్న చిన్న సంతోషాలను లాగేసుకున్నారు

అత్తెసరు మార్కులతో నెట్టుకొచ్చే వంశోద్ధారకుని
ఆస్తులు తెగనమ్మి చదివిస్తారట

ర్యాంకులు సాధిస్తున్న నన్ను
ఎవరో ఒకరి చేతిలో పెట్టి చేతులు దులుపుకొని
బాధ్యత తీర్చుకుంటారట

నేను ఇంట్లోంచి అడుగు బయట పెడితే
సవాలక్ష ప్రశ్నలు వెన్నంటే వస్తాయి
ఒక్కనిముషం ఆలస్యమైనా
ఎన్నో సమాధానాలు వెతుక్కోవాలి

స్వేచ్ఛ నాకు అందని ద్రాక్ష
వివక్ష వెంటాడే సమస్య

ఈ తేడాను ప్రశ్నించిన నేను కొందరికి ఆత్మవిశ్వాసిని
మరికొందరికి అహంకారిని

నేను కొందరికి బరువును

మరికొందరికి బానిసను

ఇంకొందరికి పరువును

ఎందరికో ఆటబొమ్మను

ఇంతకీ నాకు.... నేను..... ఎవరు....?

అని మనసు పెట్టే రొదకు సమాధానం చెప్పేది ఎవరు ?

నేను నిజాలు మాట్లాడితే నిష్ఠూరాలు పలుకుతుంది అంటారు.

నేను లేకుంటే కుటుంబమే లేదు, వంశం అసలే లేదు

నాకు మనసు లేదా ? ఆశలు, ఆశయాలకు, కోరికలకు, లక్ష్యాలకు, అతీతురాలినా ?

నన్ను మనిషిగా పరిగణించరా....?

నేను ఈ సమాజాన్ని ప్రశ్నిస్తున్నాను

ఒక అబ్బాయికి ఇచ్చే విలువ, గౌరవం ఒక ఆడపిల్లకి ఎందుకు ఇవ్వరు అని....

ఆడపిల్ల అర్ధరాత్రి ఆరు బయట ఒంటరిగా తిరిగినప్పుడే

స్వాతంత్ర్యం వచ్చినట్లు అని గాంధీజీ అన్నారు.

కాని, నేను అంటాను ఒక అమ్మాయికి గౌరవం, స్వేచ్ఛ, సమానత లు ఉన్నప్పుడే

మన దేశానికి స్వతంత్రం వచ్చినట్లు అని

అప్పటివరకూ నేను.......

ఆడపిల్లను కాను...... ఒక ఆటబొమ్మను......

జానపద గీతాలు

డి. సుష్మలత,

II B.Sc. (MPCS).

జానపద గీతాలు అంటే పల్లె పాటలు, సంగీత సముద్రంలో మొదటగా మొదలైంది జానపదగీతాలు. గీతం అంటే పాట. పాటకు చరణం, శృతి, లయ ప్రదానం. కాని, అవి లేకున్నా అద్భుతమైన రీతిలో మనసుకు హత్తుకునేలా, మనసును కదిలించేవి జానపదగీతాలు.

జానపద గీతాలు అనేవి సరదాగా ఆడుతూ, పాడుతూ పాడేవి. ఒకొక్క సమయంలో ఒక్కో విధంగా పాడుతారు. పల్లెల్లో జానపదగీతాలు అనేవి పెళ్ళిలకి, సంక్రాంతి సంబరాల్లో, సాయం సంధ్య వేళ గురించి, వెన్నెల కాంతిని గురించి, సరదా కథలను గురించి, మనసులోని భావాలను గురించి చాలా సులభంగా వ్యక్త పరిచే గీతం, జానపదగీతం. కేవలం ఆనందాన్నిచ్చే గీతాలే కాకుండా విషాదాంత గీతాలను కూడా జానపదులు పాడుతారు.

జానపద గీతాల యొక్క విశిష్టత

జానపద గీతాలు అనేవి మనసుకు ఆహ్లాదం కలిగిస్తాయి. పల్లెటూరిలో పొద్దస్తమానం పొలం పనులను చేస్తుంటారు. ఆ సమయంలో అలసట తెలియకుండా చలాకీగా ఉండడానికి అక్కడ వారికి తమ కనిపించిన పదాలతో అప్పటికప్పుడు అందమైన పాటను అల్లుకొని పాడుతారు. మిగిలిన వాళ్ళు వారితో శృతి కలుపుతారు.

మంచిని, చెడును చెప్పటానికి అప్పట్లో జానపదగీతాలు బాగా ఉపయోగించేవారు. ఆ గీతాలు నేడు కనుమరుగవుతున్నాయి. వ్యవసాయం లోకి యంత్రాలు వచ్చాయి, పొలం పనులూ తగ్గాయి. పాడేవారూ కనుమరుగయ్యారు. నాటికి, నేటికి అవి చాలా మారిపోయాయి. ఈనాటి జానపద గేయాలు జానపదులు అల్లినవీ, పాడినవీ కాదు. నాగరికుల కలం లోంచి ప్రయత్న ఫలితంగా వెలువడుతున్నాయి. సహజసిద్ధంగా వచ్చినవి కావు, ప్రయత్న ఫలితంగా వచ్చినవి.

జానపదగీతాలు వింటుంటే మనసులో ఏదో తెలియని సంతోషం. మనకు ఏ భాధ లేకుండా మనసుకు హత్తుకునే విధంగా ఉంటాయి. పల్లెటూరిలో పుట్టిన పిల్లలను బుజ్జగిస్తూ, లాలి పాట, నిద్రపుచ్చుతూ జోలపాట పాడుతారు. మన జీవన క్రమంలో జరిగే వివిధ సంఘటనలకు తగ్గట్టుగా పెళ్ళి సమయంలో పాడే పాటలు, ఆడవాళ్ళ సొగసును పొగుడుతు పాడే పాటలు, మనసులోని భాధను తెలుపుతూ పాడే పాటలు వ్యవసాయం చేసేవారు పొలం దున్నుతున్న దగ్గర నుండి నాట్లు

వేయడం, మోటకొట్టడం, పంట నూర్చడం వరకూ ఇలా అనేక సందర్భాల్లో అనేకంగా మన పెద్దవారి నోటి నుండి అలవోకగా జాలువారెవి.

జాతరలు, తిరునాళ్ళ సమయాల్లో ఉత్సాహంగా పల్లె పాటలను పాడతారు.ఈ పల్లె పాటను చూడండి –

ఎడ్లు బాయె గొడ్లు బాయె
ఎలమదొరల మంద బాయె
కోలు గమ్మ నేను బోతె
కందిరీగ కరిసి పోయె

అరెరెరెరెరె ......
కోడి బాయె లచ్చమ్మాదీ
కోడిపుంజు బాయె లచ్చమ్మాదీ

బండి బాయె బస్సు బాయె....
రేణిగుంట రైలు బాయె...... అరెరెరెరెరె ......

మల్లి తిరిగి దూడ బాయె
గాలి మోటరెల్లి బాయె అరెరెరెరెరె ......
దూడ బాయె లచ్చమ్మాదీ
లేగ దూడ బాయె లచ్చమ్మాదీ

లచ్చమ్మ దారిలోన లంబాడి ఆటలాయె..
సిగులారి సంత లోన పోతలింగని జంతులాయె
బంతిపూలు తెంపబోతె తుమ్మెదొచ్చి కరిసి పాయె
అరెరెరెరెరె ......
గంపబాయె లచ్చమ్మదీ......
పూల గంపబాయె లచ్చమ్మదీ......

సమయం మించిపోయి బండి పోయింది, బస్సు పోయింది, రైలు వెళ్ళిపోయింది, విమానం పోయింది. అంటూ చెప్పాడు. అలాగే తన కోడి, లేగ దూడ, పూల గంప పోగొట్టుకుంది అంటూ చెప్పారు. అలాగే సంతలో ఏమి ఉన్నాయో చెబుతూ పాటలో వర్ణించారు. పూలను వర్ణించారు. పూల గంపను గూర్చి చెప్పారు.

ఇలా అప్పటికప్పుడు. అక్కడి సన్నివేశాలతో అల్లుకునే పాట జానపదగీతం. గలగల పారే జలపాతం గురించి, అందాల హరివిల్లుని గురించి, మణిహారం గురించి, ఆకాశ హద్దుని గురించి, భూమిలోని మట్టి గొప్పతనం గురించి, రైతు కష్ట నష్టాలను, వ్యవసాయం పట్ల రైతుకున్న ఆపేక్షను గురించి తెలిపేది జానపదగీతం.

చదువు యొక్క గొప్పతనాన్ని, ప్రకృతి లోని సౌందర్యాన్ని, ప్రేమలోని మాధుర్యాన్ని, అన్నాదమ్ముల అనుబంధాన్ని, అమ్మ త్యాగాన్ని నాన్న నమ్మకాన్ని గురించి మనోహరంగా వర్ణిస్తాయి జానపదగీతాలు.

ఆయుర్వేద వైద్యం, గృహ చిట్కాలు కూడా మన జానపదులు అందమైన పదాలతో అందంగా చెప్పారు చూడండి.

వంకర టింకర "వా"

వాని తమ్ముడు "శొ"

నల్లగుడ్ల "మి"

నాలుగు కాళ్ళ "బె"

అజీర్తి /గ్యాస్ తగ్గడానికి ఆయుర్వేదంలో వాడే మందు ఫార్ములా ఇది.

వాము, (వా) శొంఠి (శొ), మిరియాలు (మి), బెల్లం (బె) కలిపి చూర్ణం చేసి నీటిలో కలిపి త్రాగాలి.

సరాగాల పల్లకిలో ఓలలాడించే జానపదగీతాలు అంతరించి పోతున్నాయి. ఎక్కువగా ఆధునిక సంప్రదాయాలకు అలవాటు పడి, pub culture ని ఒంటపట్టించుకుంటూ నేటి యువత, ఇంగ్లీషు పాటలకు ఆకర్షితులవుతు మన తెలుగు సంస్కృతిని మరిచిపోతున్నారు. అలా జరగకుండా ఇక ఇప్పటి నుండైన మన సంస్కృతిని, మన జానపదాలలోని గొప్పతనాన్ని గురించి తెలుసుకుంటారని ఆశిస్తున్నాను.

పరివర్తన......

కె. గౌరి
II B.Sc. (MSCS)

మనం ఎన్నో కథలను, చదువుతూ ఉంటాము. ఇది నా జీవితంలో జరిగిన ఒక చిన్న సంఘటన. తలచుకుంటే ఇప్పటికీ కలలా అనిపిస్తుంది, గర్వంగా తల ఎత్తుకునేలా చేస్తుంది. ఆ మధురానుభూతి నా జీవితంలో ఎప్పటికి ఒక మంచి జ్ఞాపకంగా మిగిలిపోతుంది......

నేను ఒక రోజు స్కూల్ కి వెళుతున్న. ఒక అడుక్కునే అమ్మాయి వచ్చి "అక్కా ! డబ్బులు ఇవ్వవా, తినక చాలా రోజులు అవుతుంది ఆకలి వేస్తుంది" అంటూ నా వెనుక వచ్చింది. పాపం అని నేను ఆ అమ్మాయికి డబ్బులు ఇచ్చాను అప్పుడు నేను ఆ అమ్మాయి కళ్ళల్లో ఆనందం గమనించాను. నేను స్కూల్ కి వెళ్ళాలి అంటే మా ఊరు దాటి పట్నం వెళ్ళాలి. ప్రతిరోజు, స్కూల్ కి వెళ్ళే సమయంలో ఆ అమ్మాయి నాకు కనిపించేది. నేను ఆ అమ్మాయికి కనిపించిన ప్రతీరోజు నా దగ్గరకు వచ్చి డబ్బులు అడిగేది. నేను ఇస్తే తీసుకునేది, అదే అలవాటుగా నా దగ్గర డబ్బులు ఉన్న రోజు ఇచ్చేదానిని. అలా ప్రతీరోజు జరగడంతో మా ఇద్దరి మధ్య కొంచెం సేపు మాటలు..... ఆ మాటలే వల్ల మా ఇద్దరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది. తన తల్లి పుట్టగానే చనిపోయిందట, తండ్రి వేరే పెళ్లిచేసుకొని, తనని అమ్మమ్మ దగ్గర వదిలేశాడట, ఒంటరి అవ్వ తనను పెంచుతుందట. ఇటీవల ఆమెకూ కళ్ళు కనిపించడం లేదట. తానే ఆమెను చూసుకోవాల్సి వస్తుందట.

కొన్ని రోజులు అలానే గడిచాయి. నాన్న నాకు ఏవైనా కొనుక్కోవడానికి డబ్బులు ఇచ్చేవాడు. ఆ ఇచ్చిన డబ్బులని ఆ అమ్మాయికి ఇచ్చేదానిని, అలా కొన్ని రోజులు గడిచాయి. ఒక సారి దసరా పండుగకి సెలవులు ఇచ్చారు. ఇంక నేను స్కూల్ కి పట్నం వెళ్ళడం మానేశాను. పండుగకి కొత్త బట్టలు కొనడానికి నాన్న పట్నం వెళుతున్నా అని చెప్పాడు. వెంటనే ఆ అమ్మాయి గుర్తు వచ్చి, నాన్న నేను వస్తాను అని నాన్న కు చెప్పాను. నాన్న సరే రా... అని అన్నారు. నాన్న, నేను పట్నం వెళ్ళాము.

నా మనసులో ఉద్విగ్నత, నా కళ్ళు ఆ అమ్మాయిని చూడాలని ఆరాట పడుతున్నాయి. మా స్కూల్ దగ్గర నుంచి వెళుతున్నప్పుడు ఆ అమ్మాయి కనిపించింది. వెంటనే ఆ అమ్మాయి దగ్గరకు వెళ్ళాను, నాతో పాటు నాన్న కూడా వచ్చారు. అప్పుడు నాన్నకి నా కొత్త స్నేహితురాల్ని పరిచయం చేశాను. అంటే ఆ అమ్మాయి ఎవరు? ఎలా పరిచయం అయ్యిందో, మా నాన్నకి చెప్పాను.

మా నాన్న ఎంతో సంతోషించారు. నేను చెసిన పనికి నవ్వుతూ సరే అని, ఆ అమ్మాయికి, డబ్బులు ఇచ్చాడు. నేను నా స్నేహితురాల్ని తీసుకో అని అన్నాను. అప్పుడు నేను ఆ అమ్మాయి కళ్ళల్లో డబ్బుల కంటే నన్ను మిస్ అయిన భావం కనిపించింది. ఎందుకో నాకు అలా అనిపించింది. ఆ భావన చూసే సరికి ఏదో తెలియని ఆనందం వచ్చింది. అప్పుడు మా నాన్నకి చెప్పాను, నాన్న నాకు ప్రతీ పండుగకి బట్టలు కొంటావు కాదా. ఈ ఒక్కసారీ నాకు బట్టలు వద్దు నా బదులు నా స్నేహితురాలుకి ఇప్పించు. ఈ పండగకి నేను ఏదో ఒకటి వేసుకుంటానులే అని చెప్పాను. మా నాన్న సరే అన్నారు.

వెంటనే నాన్న, నేను నా స్నేహితురాలు కలిసి బట్టలు కొనడానికి వెళ్ళాము. అక్కడ ఆ shop వాళ్ళు వెళ్ళగానే రండి సార్ రండి అని అన్నారు. వాళ్ళు ఏమి కావాలి సర్ అని అడిగారు, మా నాన్న మా చెల్లి కోసం బట్టలు తీసుకుంటున్నారు. అక్కడ ఉన్నవాళ్ళంత కూడా చింపిరి జుట్టు, చెరిగిన బట్టలు బేల చూపులతో పీక్కుపోయి ఉన్న నా స్నేహితురాల్ని వేరే లాగా చూడడం నేను గమనించాను.

తరువాత నాన్న నా స్నేహితురాలికి కూడా బట్టలు చూపించమన్నారు. వాళ్ళు సర్! ఏంటి ఆ అమ్మాయికా! అని అన్నారు? వాళ్ళు ఇలానే అడుగుతూ ఉంటారు. మీరు వాళ్ళ మాటలను నమ్మకండి అన్నారు. అయినా సరే నాన్న.... ఏం పర్లేదు, అయినా ఆ అమ్మాయి, మా అమ్మాయి మంచి స్నేహితులు. ఆ అమ్మాయి ఏమి అడగలేదు మేమే ఇవ్వాలి అనుకున్నాము. ఎంత ఖర్చు అయిన పర్వాలేదు మంచివి చూపించండి అన్నాము. సరే సార్ అని వాళ్ళు బట్టలు చూపించారు. నాన్న నా స్నేహితురాలికి కూడా బట్టలు కొన్నారు. నాన్న, నన్ను కూడా బట్టలు తీసుకో అని నాకు తీసుకున్నారు. ఇంక బయటికి వచ్చాము. ఆ అమ్మాయితో కొంచెం సేపు తిరిగి, హోటల్లో భోజనం చేసి, అమ్మమ్మకు పార్సిల్ తీసుకొని నా స్నేహితురాల్ని వాళ్ళ ఇంటి దగ్గర వదిలి పెట్టి వచ్చాము.

ఇంటికి వచ్చాక కూడా ఒకసారి ఆలోచించాను సమాజంలో ఉన్నవారు ఎందుకు అందరినీ ఒకేలాగా చూడడం లేదని అప్పుడు మా నాన్నని అడిగాను నాన్న సమాజంలో అందురు ఎందుకు మన లాగా లేరు అని వెంటనే మా నాన్న మన చేతి వెళ్ళు అన్నీ ఒకేలాగా ఉండవు కదా! అన్నారు. వెంటనే, అయినా నేను చెప్పినది అర్థం చేసుకునేంత పెద్ద వయస్సు కాదులే అని అన్నారు. సరే అని అదే ఆలోచిస్తూ నిద్రపోయాను.

నేను సెలవుల తరువాత స్కూల్ కి వెళ్ళినప్పుడు, **యూనిఫాం** లో నవ్వుతూ నాకు ఎదురొచ్చింది ఆ అమ్మాయి. ఆరోగ్యంగా ఉంది. మా నాన్న తనను హాస్టల్ లో జాయిన్ చేశారట. అమ్మమ్మను కూడా అనాథ శరణాలయంలో చేర్పించారట. తను కూడా ఆరోగ్యంగా తయారయిందట. నేను బాగా చదువుకొని పెద్ద ఉద్యోగం చేస్తాను అని ఆత్మవిశ్వాసంతో చెబుతున్నప్పుడు నా మనసు ఉప్పొంగి పోయింది నాన్న మీద ప్రేమతో.....

PHOTO GALLERY

Government College for Women (A)
Guntur

GPS Map Camera
Guntur, Andhra Pradesh, India
7CWV+CJG, Sambasiva Peta Rd, Opp: AC College, Sambasiva Pet,
Guntur, Andhra Pradesh 522001, India
Lat 16.295732°
Long 80.443869°
10/08/23 04:26 PM GMT +05:30
Google

GPS Map Camera
Guntur, Andhra Pradesh, India
7CWV+CJG, Sambasiva Peta Rd, Opp: AC College, Sambasiva Pet,
Guntur, Andhra Pradesh 522001, India
Lat 16.295695°
Long 80.443734°
23/09/23 04:20 PM GMT +05:30
Google

Govt.College for Women
College with Potential for Excellence
LITERARY FORUM
(LaLit)
itiative of IQAC and Language Departments

Govt.College for Women
LITERARY FORUM
(LaLit)
An initiative of IQAC and Language Departments
GPS Map Camera
Guntur, Andhra Pradesh, India
7CWV+CJG, Sambasiva Peta Rd, Opp: AC College, Sambasiva Pet, Guntur, Andhra Pradesh 522001, India
Lat 16.295695°
Long 80.443734°
23/09/23 04:18 PM GMT +05:30
Google


GPS Map Camera
Guntur, Andhra Pradesh, India
7CWV+CJG, Sambasiva Peta Rd, Opp: AC College, Sambasiva Pet, Guntur, Andhra Pradesh 522001, India
Lat 16.295695°
Long 80.443734°
23/09/23 04:20 PM GMT +05:30
Google

GPS Map Camera
Guntur, Andhra Pradesh, India
7CWV+CJG, Sambasiva Peta Rd, Opp: AC College, Sambasiva Pet, Guntur, Andhra Pradesh 522001, India
Lat 16.295695°
Long 80.443734°
23/09/23 04:20 PM GMT +05:30
Google

Students Presentation in Literary Forum

Ch. Akhila, II B.Com (G)

S. Sai Asritha, II B.Sc., Data Sc.

G. Keerthana, II BSC, DATA Sc.

INVITATION
Govt. College for Women (A), Guntur
LITERARY FORUM
Meeting - 8
My RESEARCH FINDINGS
Dr. K. Padmaja (Professor of English)
TOPIC : Fictional world of U.R. Anantha Murthy
Venue : SEMINAR HALL
DAY & TIME : 10.08.2023 (Thursday), 4 P.M to 5 P.M


INVITATION
Govt. College for Women (A), Guntur
LITERARY FORUM
Anita Desai's - CRY, THE PEACOCK
Book Review By
Mrs. T. Pranayaja (Lect. in English)
Participating Students
Ch. Akhila, II B.Com(G)
Ch. Sindhura, II B.A(CE)
G. Hepsiba, II B.A(CE)
HELD ON: 23.09.2023 (Saturday) 4 - 5 P.M
VENUE : SEMINAR HALL

"Your Opinion on this issue Please"

GOVT. COLLEGE FOR WOMEN (A)
GUNTUR, A.P.

LITERARY FORUM

A Platform for Nurturing and Showcasing Literary Talent

LaLit

YEAR: 2023 Quarter: 3 (July-September) Vol: 1 ISSUE: 3